ఆంధ్రరాష్ట్ర ప్రారంభవిద్య

ANDHRA RASTRA PRARAMBHA VIDYA

విద్యావిషయిక మాసపత్రిక

సంపుటము 12] [సంచిక 4, 5

15 జూలై, ఆగస్టు 1953

[illegible]

శ్రీయుత [illegible]

[illegible]

శ్రీయుత [illegible]

ప్రకాశకులు:
రామా అండ్ కో.,
H.O. ఏలూరు

విషయసూచిక


1. నిత్యసంకీర్తనము—
2. వయోజన విద్యాప్రచారము—(గేయం)—శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం
3. సాహసేశ్రీః ప్రతివసతి—(పద్య) శ్రీ ఓలేటి పంచముఖేశ్వరరావు
4. క్రొత్తవిద్యావిధానాన్ని —శ్రీ శీలా వెంకటప్ప
జయప్రదంచేయండి-
5. E·S·L·C ప్రభుత్వసర్టిఫికెట్టు నందలి మార్పు— } శ్రీ కె. సిద్ధలింగపిళ్ళ
6. నిజుపేర—(పద్యకథ)—శ్రీ ఓలేటి రామనాథశాస్త్రి
7. ప్రాథమికవిద్య-క్రొత్తస్కీము —ఒక ఉపాధ్యాయుడు
8. నవీనవిద్య-గొప్పతనము—శ్రీ పత్తిగూడ పోతయ్య
9. నిరుద్యోగసమస్య—సంపాదకుడు
10. మనకర్తవ్యము—ఒక ఉపాధ్యాయ సోదరుడు.
11. నూతనవిద్యాప్రణాళిక—శ్రీ ఆర్. యల్. నరసింహారావు
12. సప్తమ స్వాతంత్ర్య దినోత్సవము—సంపాదకుడు
13. రికార్డుషీటు—శ్రీ పి. నైనారాచార్యులు
14. తేడావచ్చింది?—(కథ) —శ్రీ ఉరుం బ్రహ్మయలింగం
15. వివేకప్రశ్నలు— ...
16. జూన్ నెలచిత్రప్రశ్నలకుసమాధానములు—
17. పదపూరణము — ...
18. వింతపదములు-హాస్యకథలు ...
19. మద్రాసు ప్రాథమికవిద్యానిబంధనలకు సవరణలు—
20. మాసఫలములు—లక్ష్మీవఝ్ఝుల సర్వయ్యగారు.

Regd. M.N. 3766 సంII గ చందా రు 1—0—0

ఆంధ్రరాష్ట్ర ప్రారంభవిద్య

విద్యావిషయిక మాసపత్రిక

సంపుటము 42] ఏలూరు, జూలై, ఆగస్టు 15 [సంచిక 4, 5



వివరణము:

మనము నిర్వహించవలసిన దంతయు మనకొఱకే గాని పరులకై గాదు. మనము దివ్య సంబంధము కలవారమని నిర్ధారణ చేసికొనవలయును. మనకొక దివ్యమగు కార్యభారమున్నదని, మనమాయన కొఱకే జీవించుచున్నామని, ఆయన ప్రేమసందేశమునే వ్యాపకమొనర్చుచున్నామని, ఋజువు చేసికొనవలెను. ఊరక బోధనలిపిన మాత్రమున గాదు. ప్రతివాడు బోధపడ్డైన నుపయోగమేమి ? అతిపవిత్రముగ జీవితము గడుపవలెను.

సంకీర్తనము:

కర్మనియంత యగు పరమాత్మనాజీవిత మాదర్శప్రాయముగ నుండునట్లును
గ్రహించును గాక !
నాచిత్తమునుండి సంకుచిత భావములు తొలగి పోవును గాక !
సర్వమున కాభగవంతుడే యాధారమని విశ్వసింతును గాక !

స్వామి రామతీర్థ.

వయోజన విద్యాప్రచారము

ఆర్. సుబ్రహ్మణ్యం - టీచరు - బండార్లంక

1. విద్యకై వెనుదీయబోకండీ! ఓ పెద్దలారా!
రాత్రి బడులకు రయముగా రండీ!
విద్యయే విజ్ఞాన గుణాధన - వినయకీర్తుల గూర్చుగావున
సద్యశశ్చంద్రికలు ధరపై - చక్కగా వ్యాపింపజేసెడి॥ విద్య॥
2. చదువురాదని తలచబోకండీ! బడి కింక మీరు
చక్కగా నడచెండి చదువండీ!
పన్నులెన్నో విద్యకొఱకై - తిన్నగా చెల్లింపుచుండియు
ఎన్నగా విద్యార్జనమునకు - సున్న చుట్టుట న్యాయమేనా॥ విద్య॥
3. కన్నులుండిన గ్రుడ్డివాడండీ! విద్యావిహీనుడు
కాంచగా జగమందు నమ్మండీ!
పూట పూటకు మారిపోయే - పుడమివృత్తము తెలిసికొనుటకు
మాటలేటికి? విద్యకంటెను - మంచిసాధన మేది లేదు॥ విద్య॥

సాహసే శ్రీః ప్రతివసతి

కవితావిశారద: ఓలేటి-పంచముఖేశ్వరరావు

౧. మనచరిత్రలోన మాపెద్దనార్యుని
వర్ణనముల కెద్ది పాత్రమయ్యె?
కాళిదాసు కావ్యకమనీయతా శ్రీకి
వారసత్వహక్కు బడసె నెద్ది?
౨. ఈదృశ హిమాలయాగము
మీదికి నవలీల నెక్కి- మిలమిల మెఱిసే
మేదుర "గౌరీశంకర"
పాదము కనుగొంటి వీవు ప్రతిభాశాలీ!
౩. దివి నంటు దివ్యశిఖరము—
రవి నొరయుచు నున్న శిఖర
రాజము —గౌరీ
శివశిఖరము కనుగొంటివి—
"ఎవరెస్టు విజేత!" నీకు నివిగో జోతల్!!
౪. మంచుమల లటన్న మనసు నీ కుప్పొంగు
నిఖిలశృంగపంక్తి నీకు లొంగు!
నీ ప్రయత్నఫలము నేపాలునకు హంగు;
ఎన్న దగిన వీర టెన్సింగు!!
౫. నిధులు ప్రోవుపడియె నీపాద సన్నిధి;
స్వర్ణ పతకములకు స్థలము లేదు;
శృంగమున్న తంబె— ఈరాశి ఎత్తెంత
సరిగ చెప్పవోయి సాహసాంక!

క్రొత్త విద్యావిధానాన్ని జయప్రదం చేయండి.

శ్రీ శీలా వెంకటప్ప - టీచరు - కమలాపురం

మదరాసు ప్రభుత్వం అత్యావసరముగా మనరాష్ట్రమంతటా నూతనవిద్యా ప్రణాళికను వేసవి సెలవుల అనంతరం ప్రవేశ పెట్టుటకు విపుల సన్నాహాలు చేస్తున్నది. ఈ ప్రణాళికలో విద్యాబోధన మూడు గంటలే అయినాకూడ మునుపటి ప్రణాళిక కంటె మెరుగ్గావుంది. కారణం యేమంటే ఒకపూట మన బాల బాలికలకు నేత, వడ్రంగం, వ్యవసాయం మున్నగు చేతి పనుల్లో శిక్షణ యిచ్చేదానివల్ల కుశాగ్రబుద్ధులుగా, సుశిక్షితులుగా. అయ్యేందుకు అవకాశం కల్పించబడింది. నేటి ప్రాథమిక విద్యాప్రణాళికపై మన గ్రామీణుల్లో విముఖత్వం వుండినాకూడ, ఈ క్రొత్త ప్రాథమిక విద్యా ప్రణాళికను ప్రవేశపెట్టే దానివల్ల ఉపాధ్యాయ సోదరులు వివిధకుల వృత్తులవారితోను, తల్లిదండ్రులతోను, అన్యోన్య సహకారముతో ఈ క్రొత్త స్కీమును జయప్రదంచేస్తే, మునుముందు దీన్నే విస్తృతంగాను, కట్టుదిట్టంగాను, అమలు జరుప వచ్చు.

మన ప్రభుత్వం ఈ క్రొత్త విద్యావిధానాన్ని ప్రవేశపెట్టేముందు జిల్లా, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల కార్యకర్తలతో చర్చించి, తగినసలహాలు, సహకారం, పూర్తిగా పొందియుంటే మరీ బాగుండేది. ప్రభుత్వం సదుద్దేశంతో శీఘ్రగతిని ఈ ప్రణాళికను అమలు జరుపడములో దేశావసరాలకు తగ్గట్లు మన బిడ్డలను సరైన శిక్షణలో తర్ఫీతు చేయవలననేకి అభిలాష హర్షనీయమే. అందులో బిడ్డల కాయకష్టానికి మరీ ప్రాధాన్యం ఈయడం గమనార్హం.

నవ్య విద్యావిధానం వలన గ్రామాల్లో మనబిడ్డలు చేతివృత్తుల్లో శిక్షణ పొందే దానివల్ల శారీరకంగా, మానసికంగా, ప్రత్యక్ష అనుభవాన్ని పొందడమే కాక కాయకష్టానికి ఓర్చుకొనే దానివల్ల కష్టసహిష్ణుతకూడ యేర్పడుతుంది. అద్యతన భావిలో ఈ విధానంవలన శిక్షితులైన బిడ్డల్లో విప్లవాత్మకమైన మార్పులుకూడ కలుగుతాయని ఆశించవచ్చును.

మన గ్రామ సీమల్లో ఈ క్రొత్త విద్యావిధానాన్ని ప్రవేశపెట్టే దానివల్ల కలిగే అపోహాలను; ఉపాధ్యాయ సోదరులు తొలగించేందుకు తీవ్రంగా ప్రయత్నించి కృతకృత్యులు కావాలి.

ఏమైనా మనరాష్ట్రంలోని ఒకలక్ష ఇరవై వేల ప్రాథమికోపాధ్యాయ సోదరులు ఈ ప్రణాళికను సాఫల్యం చేయడంలో, ప్రభుత్వంతో సహకరించి ద్విగుణీకృతంగా కృషి చేస్తారని మిక్కిలి ఆశిస్తున్నాను.

E. S. L. C. ప్రభుత్వ సర్టిఫికేట్టు నందలి మార్పు

శ్రీ K. సిద్ధలింగపిళ్ళ, టీచరు–తిరుపతి.

(1) S. S. L. C. పరీక్షయందొక విద్యార్థి ఉత్తీర్ణుడైనతోడనే అతనికొసంగబడు సర్టిఫికెట్టునందు iv, v, vi ఫారములయందు అతడుపొందిన మార్కుల యొక్క జాబితాయు, అటెండెన్సు, ప్రోగ్రెసు, మొదలుగాగల వివరము, లంతయు పొందుపఱుపబడి, అదియొక పుస్తకము రీతిని (Book-form) ఉన్నది. School final పరీక్షయందు తీర్ణుడుకాని విద్యార్థికికూడా అతడు పొందిన మార్కులను సర్టిఫికేట్టునందు నమూదుచేయబడి విద్యార్థికోరు నెడల అతని సర్టిఫికేటును అందచేయు నాచారమైయున్నది. అట్లుచేయుటలో నా విద్యార్థి తాను ఏసబ్జక్టునందు తప్పిపోయినదియు గుర్తెఱిగి, తానాఫారమునం దెక్కువ కృషిసల్పుటకు దోహద మొసగుచున్నది. ఇట్టి అవకాశము E. S. L. C VIIIth Std. ప్రభుత్వ పరీక్షలో తప్పిపోయినవిద్యార్థికి ప్రభుత్వము కల్పించక పోవడమెంతయు శోచనీయము.

(2) ఇంతవరకు E. S. L. C VIII th Std ప్రభుత్వపరీక్షలో తప్పిపోయినవిద్యార్థుల యొక్క మార్కులు తెలుపు నాచారము లేదు, అట్లు తప్పినది విద్యార్థులయొక్క మార్కుల జాబితాను నాయాసంస్థలచే నిర్వహించబడు నాయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలిపిన, నెక్కువమంది విద్యార్థులే పాఠమునందు తప్పినదియు, అట్లు తప్పిపోవుటకుగల లోపములను, గుర్తెఱిగి ఆయాపాఠముల బోధించుఅధ్యాపకులు తగు ప్రత్యేకశ్రద్ధ వహించుటకు బాధ్యులైయుందురు. విద్యార్థులును తామేపాఠములందు తప్పిరో ఆపాఠములపై ప్రత్యేకశ్రద్ధ (Special attention) వహించుట కవకాశముండును. కనుక VIII Std. ప్రభుత్వ పరీక్షానంతరము విద్యార్థులకిచ్చు సర్టిఫికేట్లు పుస్తకరీతిని (Book-form) యుండి, అందు విద్యార్థియొక్క VI, VII & VIII Stds. యొక్క అభివృద్ధి వర్తమానాలు (the History of the previous Standards) తెలుపు నట్టిదిగా నుండవలెను. అనగా E. S. L. C VIII Std. ప్రభుత్వ సర్టిఫికేటును, S. S. L. C. సర్టిఫికేటురీతిగా నమూనాపరచుట సముచితమని ప్రార్థించుచున్నాను.

(3) ఉన్నతపాఠశాలలోని IV వ ఫారములో చేరుటకు ద్దేశించక చదువుమాని కొని తమజీవితమునందు సాగొనుటకు (to enter life) ప్రభుత్వ సంస్థలలోగాని ఇతర యే సంస్థలలోగాని, ఉద్యోగమునందు చేరనుద్దేశించిన ఒక VIII Std. అభ్యర్థి పరీక్షలో, నే ఒకటిరెండు పాఠములందు తప్పిపోయిన, S. S. L. C. ఇంటర్ మీడియట్ మొదలగు పరీక్షలలోవలెనే ఆ తప్పిపోయిన భాగములకు మాత్రము పరీక్షకు హాజరయి E. S. L. C. VIII Std. ప్రభుత్వసర్టిఫికేట్టును పూర్తి చేసికొను పద్ధతి నమలునందుంచవలెనని కోరెదను. VIII Std. పరీక్షాఫలితము Fort St George gazette లో ప్రచురపరచు

పద్యకథ:

నిఱుపేద

కవిశేఖర; ఓలేటి-రామనాథశాస్త్రి

గీ. తొల్లి ఒక గ్రామమున విరాజిల్లుచుండె, ఒక్క సన్యాసి — అతని యొద్ద చాల
ధనముగల మాట గలదు; "బీదజను డెవ్వ, డగునొ? వాని కీ ధన మిత్తు" ననుచు
* * * దలచి......1

ఆ. పురములోన ఉన్న మష్టివారిని, నిరు పేదజనుల చూచి ప్రీతి నడక
ఎవరి కీయకయ్యె—"అప్పురా! ఇదేమి? సన్యాసి నోటిమాట నమ్మరాదు"... 2

* * *

కం, అని ప్రజలలోన నమ్మకమును తగ్గగ అంతలోన పురమేలు నృపుం
డను మోదముతో ఒకదిన, మున ఊరేగెడి సమయమున పోడగని యతివరున్......3

* * *

ఆ. రత్నఖచితమైన రథములో గల ధరా, ధిపుని ఒసిని పడేసు తెలుసుకొన ధన
మున్నసంచి విసరి సన్యాసి పకపక, నవ్వుచుండెను—ప్రజలు నివ్వెరపడ......4.

* * *

గీ. "ఏమి టీ దౌర్జన్య మేమేమి టీవిచిత్ర", మనుచు తలపోయ సాగిరి—అవని నృపుడు
"పిచ్చియో? లేక వీనికి పెట్టయో? మ, రేది కానున్న ఈ యోగి కీ పనేమి" —5.

ఆ. అనుచు రథము నిలుప ఆజ్ఞ నొసంగి, "స, న్యాసివర్య! పేద లచట నుండ—
వారి కీక ధన మీరీతి నాకడ, విడిచిపెట్టి తెలి? విడగ?" యనిన......6.

* * *

గీ. "వారు పేదలు కారు భూపాలచంద్ర! నీవె నిఱుపేద వంచు గణింతు మహ్ని
తృప్తి చెందవు — వారు సంతృప్తి పడుదు, రెప్పుడైనను...తనివిదీరేదెఱుగ వీవు...

* * *

గీ. గెల్చుచున్నను రాజ్యముల్ గెలువవలయు, ననితలంతువు—ప్రజలయొద్దను ధనంబు
పన్నురూపాన పీడింతు వెన్నతరము! ఒక్క క్షణమైన సరె-తని వెందినావె! 8

* * *

గీ. అనిన వైరాగిమాటల ఆలకించి, "నీవు పలుకునది యెల్ల నిజము! నిజము!!
నేను నిఱుపేదనే!!!" అని నిఖిలజనుల, ముందు సిగ్గంది—యోగించబోకడె నృపతి.

* * *

(౧౭ వ పేజీ తరువాయి)

సందర్భమున పరీక్షలో విద్యార్థి యేభాగమున తప్పిపోయినదియూ తెలిసికొనుటకు నాయా సబ్జక్టులకు Ex తెనుగునకు 'A' అనియు, లెక్కలకు 'B' అనియు యీరీతిని కొన్ని సాంకేతికముల T. S. L. C. పరీక్షా ఫలితముల ప్రచురపఱచురీతి వారె ప్రచురపరచిన, నది ప్రయివేటు కేండిడేట్ల కెంతయూ అనువుగానుండును.

(4) ఈ 1954 సంవత్సరమునుండినను E. S. L. C. VIII Std. ప్రభుత్వపు యోగ్యతా పత్రమును పూర్తిచేసికొను పద్ధతి (Completing method) నమలు జరుపవలెనని ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నాను.

ప్రాథమికవిద్య - క్రొత్తస్కీము

శ్రీ రాజగోపాలాచారిగారి ధర్మమా అంటూ ప్రాథమికోపాధ్యాయులకు యీ స్కీముద్వారా విశ్రాంతి దొరికింది. సుఖపడగల కాలము వచ్చినది. ఎక్కువ పాఠశాలలు ఇద్దరు, ముగ్గురు ఉపాధ్యాయులు గలవే గనుక లోగడ ఒక ఉపాధ్యాయుడు విధిగా రెండు తరగతులకైనా పాఠాలు చెప్పవలసి వచ్చేది. ఎక్కడో గాని ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు లేడు. అందుచే ఆ రెండు, మూడు తరగతులకు చెప్పవలసిన ఉపాధ్యాయుడు ఒకటి, రెండు తరగతులకే బోధించుట ఎంతయూ సంతసించవలసిన విషయము. ఒకతరగతికి బోధించుచుండగా మిగిలిన పిల్లలసంగతి కనుగొనుటకు అవకాశము తక్కువగానుండి వారి అల్లరినుండి తప్పించుకొనుటకు కొంత శ్రమపడవలసి వచ్చెడిది. ఇప్పుడా బెడద తప్పినది.

మనకు స్వరాజ్యము వచ్చినప్పటినుండి వ్యతిరేకముగనే అంతా పోనున్నది కొరకు విమర్శనయే వినబడుచున్నది గాని ఎవరుగాని చెప్పిన దానిని సమర్థించి, అది ఆచరించుపద్ధతులు చెప్పువారు చాల తక్కువయినారు. ప్రతివారి మనస్సు వ్యతిరేకమునే సూచించుచున్నది. పత్రికలలోని వ్యాసములే. ఈ క్రొత్తస్కీమును గురించిగాని, ఆంధ్రరాష్ట్రమును గురించిగాని, ఇందుకు నిదర్శనములైయున్నవి. కర్నూలును చూడనివారు క్రొత్తస్కీమును ఖండించి అమలుపరచి అందలి సాధకబాధకములు విచారించని వారి వ్యాసములే అవన్నియు.

ఈ విద్యావిధానములోని మార్పువలన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులుగూడ లాభమును పొందగలరు. లోగడ అధికారులు వచ్చినప్పుడు పాఠశాలలోని హాజరు తగ్గుటకు కారణములు సర్వసాధారణముగా ఊళ్ళు, కోతలు. వివాహములు మొదలగునవి అయియున్నవి. ఇప్పుడా ఊళ్ళు, కోతల రోజులలో గూడ కొంతసాయము కలిసివచ్చును. ఒక రోజు సాయంత్రము బడికివచ్చిన బాలుడు మరుసటి దినము ఉదయము వచ్చును. ఇకవానికి రెండు పూటలుశెలవు. ఈ రెండుపూటలు తండ్రికి వానిని ఉపయోగించుకొనవచ్చును. ఇందు కొంచముబాధ యున్నదిగాని కొలది శ్రమ ఉపాధ్యాయుడు పడితిసుకొనిన కొంతలో కొంతగా హాజరువృద్ధికాక మానదు. పిల్లవాడు బడికిరాని రెండుపూటలు వాడుకొనమని చెప్పి తల్లిదండ్రులలో కొంతమందిని ఒప్పించవచ్చును. భూమిగాకూలిమీదనే ఆధారపడు వారిని వదలినను కొంతమందికైనను కలిసివచ్చెదరు. ప్రజలందరు అంత మూర్ఖులుగారు. కొంత స్వార్థముకై ఉపయోగించుకొన్నను కొంతవిచేచనాశక్తి గలవారుందురు. పల్లెప్రపంచములుగల గ్రామాదులలో పశువులను 10 గంటలకుగాని బీడులకు తోలరు. కుర్రవాడు అంతవరకు పాఠశాలలో ఉండవచ్చును. అట్టివానికిగూడ కొంత సదవకాశములభించి విద్యాభివృద్ధి చేసుకొనగలడు.

ఉపాధ్యాయుడులోగడ 20 మందికి చెప్పువాడు ఇప్పుడు 10 మంది పిల్లలకే చెప్పవలెనుగనుక లోగడకన్న ఇప్పుడు పిల్లవాని విషయమై రెట్టింపు శ్రద్ధతీసుకొను అవకాశమున్నది. నా అనుభవములో లోగడ 5 వ తరగతికి భూగోళ పాఠములలో 30 నుండి 40 వరకే సగటు గంటలుమాత్రము చెప్పగలిగెడివాడను. (మూడుతరగతులకు బోధించవలసి వచ్చుటచే) ఇప్పుడు మరివది లేక సరాసరి పాఠములు ఎక్కువగా చెప్పు అవకాశము గలిగినది. ప్రతి పాఠమునందును ఎక్కువగా బోధించుటకవకాశము కలదు. ఇది అంతయును పిల్లవాని ఉపకరించునదియే గదా! ఇట్టిసంగతులే మనము ముఖ్యముగా తల్లిదండ్రులకు బోధించి పిల్లలను బడికిపంపు యేర్పాటు చేయకొని, లోగడ 6 గంటలలో చెప్పిన చదువుకన్న, 3 గంటలలో ఎక్కువగా, శ్రద్ధగా చదువు సాగునని చెప్పవచ్చును. ఈ నా స్వల్పకాల అనుభవములో ఇది నేను గమనించిన విషయము.

ఒకటవ తరగతి పిల్లలహాజరు విషయములో కొంచెము జాగ్రత అవసరము. ఏ ఇంటిలో మరొక విద్యార్థి అనగా పెద్దపిల్లవాని పరుసలోనికి వచ్చునాసరియే లేనిచో ఉదయము వచ్చిన బాలుడు తిరిగి మరుసటి రోజుమధ్యాహ్నముగాని రాడు. గానవాడు అట్టివానికి సరిగా తెలియదు. ఇంటిప్రక్కనుండి పెద్ద తరగతి పిల్లవానిచే కబురుచేసి రెండవ పూట రావలసిన పిల్లలను హాజరు జరుపవచ్చును. ఇది కొంతకాలము అలవాటు కావలెను. రేపు ఉదయము రావలసినదని చెప్పగానే ఆనాడంతయు ఆపిల్లవాడు మానుకొను అవకాశముకలదు. ఇట్టిదానిని పైవిధముగా కొంతవరకు సర్దుకొనవచ్చును. శ్రమలేక యే ఫలిత

మానే విషయములోను పొందలేము గదా ? కొలది రోజులు శ్రమపడిన తప్పక మంచిఫలితమును పొందగలము.

ఇంక పాఠశాలలోని కాలము పెరిగినది. విద్యార్థి లాభమును పొందినాడు. ఉపాధ్యాయుని కేమున్నది ? లోగడ తోటపని పేరుతో కాకర కాయలో, తోటకూర కాడో బంతిపూవులో ఉపాధ్యాయులు కొందరుపొందెడివారు. ఇప్పుడు ఆతోటపనికి స్వస్తివాచకము పలికినారు. ప్రత్యేకము ఉపాధ్యాయుడు తోటపని పాఠశాలలో చేయుడు ఇంటి వద్ద చేసుకొను అవకాశములేదు మరి దీనికతి ఏమి ? జీతములా పెరుగలేదు. కాలము పెరిగినది. ఇంటి వద్దనుండు ఖాళీతగ్గినది జీతములు పెంచవలెను. ఒక గంటకాలము పెరిగినది గనుక ఏదో చంద్రుని కొక నూలుపోగు యివ్వగలమనినారట ఆనూలు పోగునకే కట్టుబడి ఆనూలుపోగు విలువయంత యైన ఉపాధ్యాయుడు అభివృద్ధి చూపవలెను. పిడుగునకు బియ్యమునకు ఒకటే మంత్రమును మన దృష్టిలోనికి రానీయరాదు ధరలు పెరిగినప్పటికిని ఎట్టును జీతములు పెంచలేక ఇప్పుడు చెప్పుట మానినాము అప్పుడు చెప్పుట మానుదుము ఎంత ఎదిగినను గొప్పకు చెప్పవేతోచ అందుకని అది తనతోనను ఆడించుకొనుట మానలేదు,

ప్రజల జీవన ప్రమాణము పెరుగువరకు తలిదండ్రులు పిల్లలపై ఆధారపడి యుందురు. పిల్లవాడు యజమాని యింటివద్ద భోజనముచేసిగాని, తన యింటివద్ద భోజనముచేసిగాని సాలునకు 5, 6, బస్తాల ధాన్యమును తెచ్చి తల్లిదండ్రుల కిచ్చును. ఇట్టివారి విషయములో గవర్నమెంటు కొంతమార్పు చేయవలసియుండును. ఒక కుర్రవానికి ఉదయము 10 గంటల వరకు యింటివద్దనుండి అప్పటినుండి యజమానిపనికి పోవలసివచ్చును. అట్టివాడు ఒక నాడు ఉదయమువచ్చి మరొకనాడు మధ్యాహ్నము రాజాలడు. అట్టివానికి నిత్యము ఉదయమే వచ్చుటకు కొంత అవకాశము కలిగించవలెను. లేనిచో లోగడ ఒకపూట బడికి వచ్చువాడు ఇపుడు పూర్తిగ మానుకొనవలసివచ్చును. లేదా వాడు సగము చదువే చదువుకొనవలసి వచ్చును. ఇట్టి కొలది మార్పులతో ఈ స్కీమును అమలుపరచిన లోగడకన్న కనీసము ఒక పాలికయైనను విద్యార్థి లాభమును పొందగలడు.

ఒక ఉపాధ్యాయుడు

నవీనవిద్య - గొప్పతనము

పత్తిగూండ పోతయ్య -టీచరు- కొట్టికి,

ఇంతవరకుగల విద్యావిధానములోనను న్యాయ పద్ధతి ప్రయోగాత్మకముగ లేదు. పాఠశాలయందు బోధింపబడు వివిధ పాఠ్య విషయములకు పరస్పర సంబంధములేదు. బాలురకు ప్రణాళిక యందలి వివిధవిషయ జ్ఞానమే కలుగునుగాని, తనజీవితము జయప్రదముగాను, సుఖముగాను, సాగించుకొనుటకు అవసరమైన లోకజ్ఞానము కలుగుటలేదు. గ్రంథస్థజ్ఞానాభి వృద్ధికి, తత్ సంబంధమైన మానసిక వికాసమునకు, ఎక్కువ ప్రాధాన్య మీయబడినదిగాని విద్యార్థుల యొక్క సహజము శరీరాభివృద్ధికి, ఆధ్యాత్మికాభివృద్ధికి. కావలసిన అవకాశ మీయ బడలేదు. పాఠశాల వదలు సరికి విద్యార్థి బలహీనుడై తన కృత్యములను తాను నెఱవేర్చుకొనుటకు శక్తిలేని వాడగుచున్నాడు. విద్యార్థిదశవు జీవితములో అతివ్యయ సమన్వితమగు చున్నది. హేతువాదమునకు అనుకూలమైన పద్ధతిగాని, మన సత్వమునకు అనుసరించక కృత్రిమమై కాల్పనికమైన శిశుకేంద్ర పద్ధతియై యుండేదికాని, నిజమైనదికాదు. వస్తువులకు, సాంకేతికములైన అక్షరములకు, వాటితోకూర్చబడిన మాటలకు, ప్రాధాన్యమీయ బడినది. అనగా ఉపాధ్యాయుడు ఒక పాఠము బోధించునపుడు తత్ సంబంధమైన వస్తువులను విద్యార్థులకు జూపక, ఆవస్తువులతో పరిచయము చేయక, ఆవస్తుసంబంధమైన వర్ణనకు ప్రాధాన్యమిచ్చి ఆవర్ణనద్వారా వస్తుజ్ఞానమును విద్యార్థులకు బోధించుచున్నాడు. వస్తువును జూచుటచే కలిగిన జ్ఞానము మిక్కిలి ఉత్తమముగ నికరముగా నుండును. ఆవస్తువును ఇతరులు వర్ణింపగా వినుటచేత కలిగినజ్ఞానము అంత నికరముగానుండనేరదు. వ్యక్తియొక్క శారీరక, మానసిక, నైతిక, ఆధ్యాత్మిక శక్తులను వికసింపజేయునది. యథార్థమైన విద్య. భాషా, గణితము మొదలగు శాస్త్రములందు పరిచయము కలుగుటచే వచ్చిన అక్షరాస్యత కేవలము విద్యగాదు. విద్యకు ప్రారంభమునుగాదు. అది అంత్యమును గాదు. ఆ అక్షరాస్యత స్త్రీ పురుషులను విద్యావంతులుగా జేయు వివిధమార్గములలో ఒక మార్గము మాత్రమే. జీవితము కొఱకు జీవితము ద్వారా జీవితాంతము వరకు నేర్చుకొను విద్య నవీనవిద్య. శిశువు మాతృగర్భస్థమైనది మొదలు మృత్యువువాత ప్రవేశించు వరకుగల జీవితమంతయు నవీన విద్యారంగ మగును. నిత్యజీవితమందలి శరీరశుభ్రత స్వాస్థ్య సాధనప్రక్రియలు చదువులు మొదలగునవి దేశపరిపాలన మోక్షమార్గములు ఉత్తమశాస్త్రీయత అను మహత్తర విషయము లన్నియు జీవిత పర్యంతము వ్యాపించు నవీన విద్యావిషయములు. ఆరోగ్యము సాంఘికత్వము స్వాకార్యాచరణము పౌరవిధులు మొదలగు జీవితమందవసరమైన ప్రాధాన్య ధర్మ సూత్ర

ములు ఈనవీన విద్యయందు నేర్పబడు చున్నవి. కనుక తనజీవితముతో ఆరంభించి దానితో పరస్పర సంబంధము కలిగించి తనజీవితముతో అంతమొందును. కావున పాఠశాలయందుగల వివిధ ప్రణాళికా విషయము లన్నియు ఒకదానితో నొకటి సంబంధ పరచి నేర్పబడు చున్నవి.


ఆరోగ్యము, పారిశుధ్యము, పౌరశిక్షణ, ప్రార్థనలు, క్రీడావినోదములు మొదలగు నిత్యజీవిత విషయములద్వారా ప్రణాళికయందుగల భాష, గణితాది విషయ జ్ఞానము, పిల్లలకు నేర్పబడుచున్నవి. ఇట్లు సమన్వయ సమ్మేళన చేసినయెడల జీవితమునకు సర్వతోముఖ, సౌఖ్య వికాసములు కలుగజేయును. అప్పుడే వ్యక్తియొక్క మూర్తిత్వము సంపూర్ణ వికాసము పొందును.

ఆ మూర్తిత్వము సంపూర్ణ విద్యావంతముగా అగును. విద్య పరిశ్రమ కేంద్రమై యుండును. ఉపయుక్తమగు పరిశ్రమలో శిశువునకు నవీనవిద్య ఆరంభించును.

శిశువు శిక్షణపొందుట మొదలుకొని చేతిపనులద్వారా లాభదాయకములగు వస్తువులను తయారుచేయుటకును, బుద్ధి - ఆత్మ - మొదలగునవి వికాసము నొందుటకును, పరిశ్రమ కేంద్రమగు విద్యయందు ఎక్కువ అవకాశమున్నది. ఆ పరిశ్రమను గాని, చేతిపనిగాని, కేవలము వస్తువుల ఉత్పత్తికిగాని విద్యార్థుల మనోవికాసమునకు నేర్పవలయును. అట్లు చేసినయెడల సమస్తవృత్తి సమానత్వమును, వృత్తి గౌరవమును, విద్యార్థులు గ్రహింతురు.

పరిశ్రమ కేంద్రమైనదియు, సౌశీల్యముగల ఉత్తమపౌరుల తయారుచేయునదియు, వ్యక్తియొక్క శారీరక, మానసిక, నైతిక, ఆధ్యాత్మిక, వికాసములను కలిగించునదియు, అగు విద్యయే యథార్థమైనవిద్య.

ఇట్టి సంకుచిత భావముకంటె వ్యక్తి మూర్తిత్వమును, సంపూర్ణ విద్యావేత్త తను, కలిగించుటయే నవీన విద్యారంగమునందొక ముఖ్యమైన గొప్పతనము.



నిరుద్యోగ సమస్య

మనకు స్వాతంత్ర్యము సిద్ధించినప్పటి నుండి అధికారోత్పత్తికి అవిరళకృషి జరుగుచున్నట్లే విద్యాభివృద్ధికికూడ తీవ్రమైన కృషి జరుగుచున్నది. ఈ కృషివల్లనేమి, ప్రజానీకమునందు గలిగిన ప్రబోధమువల్లనేమి, రాజకీయ చైతన్యమువల్లనేమి, ఎన్నెన్నో క్రొత్తవిద్యాలయములు వెలసినవి. ముఖ్యముగా మనరాష్ట్రములో ఉన్నత పాఠశాలలేమి, కళాశాలలేమి, ఎన్నో స్థాపింపబడినవి. ఇంకెన్నో స్థాపించబడుచున్నవి. ఇందుకు మనమందరము సంతోషింపవలసినదే. కాని యిందు దాగియున్న మహోపద్రవమును గూర్చి మనము దూరదృష్టితో పరికించి తగినంత జాగ్రత్త తీసుకోవలెను. లేకున్న అచిరకాలములోనే ఒక మహావిప్లవము తప్పదేమో?

ఒక్క మనరాష్ట్రములోనే ప్రతిసంవత్సరము 80 వేలమంది ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలకును, దాదాపు 20 వేలమంది యూనివర్సిటీ పరీక్షలకు హాజరగుచున్నారు. ఇందులో ఉత్తీర్ణుల సంఖ్యా నాలుగవవంతునకు నిర్ణయించుకొన్నప్పటికీ అందులో సగానికి సగము ఇతరవృత్తులకు పూనుకొన్నప్పటికి — మొత్తము మీద దాదాపు పదివేలమంది ఉద్యోగాలకు తంటాలుపడుచున్నారు. ఇందులో ఏ కొద్దిమందికి మాత్రమో ఉద్యోగాలు చిక్కుచున్నవి. తక్కినవారు సర్టిఫికెట్లు, డిగ్రీలు, చంకన బెట్టుకొని గడపగడప త్రొక్కుచు, ఏ చిన్న ఉద్యోగమైనా దొరుకుతుందేమో అని నానాబాధలు పడుచున్నారు. వీరి అవస్థ చెప్పుటకు వీలులేదు. కాస్తో కూస్తో ఉన్న డబ్బూ, భూములూ, చదువులకు సరిపోయినవి. వేరే జీవనాధారాలు లేవు. ఇతర మార్గాలలో దించాలంటే తగిన వసతులు లేవు. ఏమాటకైనా వీరికి ఉద్యోగమే శరణ్యము.

ఇట్టివారిసంఖ్య ప్రతిసంవత్సరము పెరిగిపోవుచున్నది. వీరందరికీ ఉద్యోగాలు ఎక్కడనుండి లభిస్తవి? లభించకపోతే వీరి గతి యేమి? ఏదైనా వృత్తివిద్యలు నేర్చుకొందామంటే అందరికీ అవకాశాలు లేవు. వైద్యము, వ్యవసాయము, ఇంజనీరింగు, మొదలైన వృత్తి విద్యాలయాల్లో సీట్లు లభించటమే మహాకష్టము. చదువులో ఫస్టు క్లాసులు, పైగా ఎన్నో సిఫార్సులు, ఇవన్నీ వుంటేనేకాని సీట్లు లభించవు. జనసామాన్యానికి ఈ విద్యలు అందుబాటులో లేవనే చెప్పాలి. ఇకపోతే మామూలు కాలేజీ చదువులకే అందరూ ఎగబడుచున్నారు. ఎక్కడెక్కడి కాలేజీలు నిండిపోతున్నవి. ఈ విద్యావిధానానికి గమ్యస్థానమేమిటో

బోధపడుట లేదు. చదివేవాళ్ళలో నూటికి నూరుమంది ఉద్యోగాభిలాషులే కాని విద్యకోసం చదివేవాళ్లు ఒక్కరు లేరు. ఈ స్థితిలో ప్రతిసంవత్సరము వేలకొద్ది పెరిగిపోయే ఈ ఉద్యోగాభిలాషుల గతి యేమి? ఇందుకేదో అనువైన మార్గము కనిపెట్టకున్న నిరుద్యోగ సమస్య ప్రబలిపోదా? విప్లవము బయలుదేరదా?

ఈ సమస్య ఇప్పటి కిప్పుడే ప్రభుత్వ సమాలోచనలోకి చొచ్చుకపోయింది. మన రాష్ట్రముఖ్యమంత్రి 20 వేలమంది నిరుద్యోగ పట్టభద్రులకు గ్రామసీమల్లోని ప్రాథమిక పాఠశాలల్లో బతుకు దెరువు కల్పించుటకు ఒక సమగ్ర పథకాన్ని తయారు చేస్తున్నట్లు పత్రికల ద్వారా తెలుస్తున్నది. గుడ్డిలో మెల్లఅన్నట్లు ఇదికొనసాగితే కొంతవరకు మంచిదే. ఈ నిరుద్యోగ సమస్య యావద్భారత సమస్యగా పరిణమించుచున్నట్లు మొన్న ఢిల్లీలో జరిగిన ఆలిండియా కాంగ్రెసు కమిటీ చర్చలవల్ల తెలుస్తున్నది. ఆ చర్చల సారాంశాన్ని బట్టి ఏటేటా భారతదేశం మొత్తంమీద కొన్నిలక్షలమంది నిరుద్యోగులు తయారగుచున్నారని, వీరందరూ యస్. యస్. యల్. సి. లేక ఇంటర్మీడియటు వరకు చదివి మానుకొన్న వారేనని, ఏవృత్తి విద్యలూ తెలియనివారనీ, ప్రజాసీకంలో మధ్యతరగతికి చెందినవారేనని, వీరికి జీవనసదుపాయాలు కల్పించే నిమిత్తం తగినట్లుగా పంచవర్ష ప్రణాళికలను మార్పు చెయ్యాలనీ, తెల్పుకొన్నట్లు రూఢి అగుచున్నది కాని యిట్లా ఎంతకాలమని మార్పు చేయగలరు? ఏటేటా ఎంతమంది కని వసతులు కల్పించగలరు?

అసలు ఈ సమస్యను ఈదృష్టితోగాక మరొక దృష్టితో విలోకించి పరిష్కరిస్తే తీరిపోతుందేమో అని నావిశ్వాసం. అదేమంటే సాధ్యమైనంత వరకు కాలేజీ చదువులకు ఎగబడకుండా విద్యార్థిలోకాన్ని అరికట్టుటకు ప్రయత్నించాలి. అయితే ఇందుకు శాసనాలు పనికిరావు. విద్యానిబంధనలను కొంతవరకు సడలించాలి. వీలుపడితే యస్. యస్. యల్. సి. పరీక్ష పూర్తిఅయ్యే లోపలనే విద్యార్థులకు జీవనోపాధి కలిగించు ఏ వృత్తివిద్యలలోనైనా పరిపూర్ణత లభించేటట్లు నిబంధించి విద్యాశాసనాన్ని సవరించాలి. ఇదైనా ఇప్పటిమాదిరిగా నిర్బంధవిద్యా శాసిస్తే కాదు. అన్నివిధాలా ఆదరణీయంగా, విద్యార్థులకు పరీక్షాప్రమాణంగా, నిబంధించాలి. ఒకవేళ అది వీలుపడక పోతే వృత్తి కళాశాలల్లో ప్రవేశించుటకు విద్యార్హత పరిమితిని తగ్గించి, యస్. యస్. యల్. సి. పరీక్ష ప్యాసైన వారందరూ అర్హులుగా నిర్ణయించాలి. ఈ నిర్ణయముతో బాటు అభిరుచిగలవారి కందరికీ వృత్తికళాశాలల్లో ప్రవేశము న్వాలి. ఇందుకు ఇప్పుడున్న వృత్తి కళాశాలలు చాలకపోతే వలసినన్ని స్థాపించుటకు ప్రభుత్వం పూనుకోవాలి. కోట్లకొలది జనాభాగల మనదేశంలో ఎన్నెన్నో పరిశ్రమలు నెలకొల్పటానికి అవకాశంవున్నది. ఇందుకు భారీ పరిశ్రమలే అక్కరలేదు. చిన్న చిన్న పరిశ్రమలుకూడా ఉపయోగపడగలవు. పూర్వం మన దేశంలో అన్నివిద్యాలయాల్లోను వృత్తి విద్యలు ప్రధానంగా నేర్పేవారని చరిత్ర చెప్పుచున్నది. చతుష్షష్టికళలలో ఎన్నో వృత్తివిద్యలు ఇమిడివున్నవి. ఇట్టి

అవకాశాలు ఉన్నతపాఠశాలల్లో లభిస్తే విద్యార్థులు ఉద్యోగాలకోసం బాధపడవలసిన అవసరం ఉండదు. ఈ లాటి మార్పుకు ప్రభుత్వం సిద్ధపడి ముందడుగు వేస్తే ఈ నిరుద్యోగసమస్య చాలవరకు పరిష్కరింపబడగలదనీ, పారిశ్రామికంగా దేశంపైకి రాగలదనీ, మా విశ్వాసం.

ఈనాడు మనప్రభుత్వం ప్రాథమిక విద్యాప్రపంచంలో ప్రవేశపెట్టిన కొత్తస్కీమును ఉన్నతవిద్యలో ప్రవేశపెట్టి పరీక్షాప్రమాణంగా నిబంధించినట్లయితే ఎంతో బాగుండేదనీ, ఏవో కొన్ని చిన్న పరిశ్రమలలోనైనా విద్యార్థులకు చక్కని శిక్షణలభించేదనీ, అందువల్ల ప్రభుత్వాశయం నెఱవేఱుటేకాక, నిరుద్యోగసమస్య కొంతవరకు తీరిపోయేదనీ, యస్. యస్. యల్. సి. పరీక్షతో కొద్దిమంది విద్యార్థులకైనా వృత్తివిద్యాప్రావీణ్యమువల్ల స్వతంత్ర జీవనోపాధికి పునాది యేర్పడియుండేదనీ, మా అభిప్రాయం. ఏనాటికైనాసరే యీనిరుద్యోగసమస్య పరిష్కారం కావాలంటే వృత్తివిద్యలు సర్వతోముఖంగా పెంపొందాలి. ఇప్పుడున్నవిద్యాలయాలన్నింటిలోను పరీక్షాప్రమాణంతో వృత్తివిద్యలు నిర్బంధంగా బోధింపబడాలి. సబ్బు, కాగితము, అచ్చుపని, బైండింగు, సిరాపరిశ్రమ, నేత, మొదలైన చిన్నచిన్న పరిశ్రమలూ, లలితకళలూ, ప్రతిఉన్నతపాఠశాలలోను ఉన్నతస్థాయిలో నేర్పబడాలి. ఇందుకు ప్రభుత్వం ఆర్థికంగా తోడ్పడుటకు ముందడుగువెయ్యాలి అప్పుడే యీ నిరుద్యోగసమస్యకు స్వస్తి చెప్పగలమని మా మనవి.

— సంపాదకుడు.

మన కర్తవ్యము

మన దేశము స్వాతంత్ర్యమును సంపాదించుకొని యాతేండ్లయినది. స్వాతంత్ర్య సంపాదనకు మనము చేపట్టినమార్గము నవ్యాతినవ్యమైనది. ప్రపంచమున కెవరికిని యెఱుంగని మార్గమున, భారతదేశ ప్రాచీనాధ్యాత్మిక శక్తి ప్రతిబింబించు నహింసామార్గమున, మన స్వాతంత్ర్య సమరము భగవానుని



యవతారమని పేరుగాంచిన మహాత్ముని నాయకత్వమున సాగియుండెను. తొలుత నవహసించిన పాశ్చాత్యులు సయితము కార్యరూపమును ధరించిన మన స్వాతంత్ర్య సమర ప్రభావమును గాంచి యాశ్చర్యచకితులైరి. నిద్రాణమైయున్న భారతజాతి యొక్కసారిగ నాసేతు హిమాలయపర్యంతము మేల్కొని కార్యరంగమున నమితోత్సాహముతో దూకినది.

ఆదినములలో కాంగ్రెసున సభ్యుడగుట యొకసంతోష హేతువు, ఖద్దరును ధరించుట యాత్మసంతృప్తికారణము, రాట్నముపై నూలువడకుచు, మహాత్ముడు బోధించిన యస్పృశ్యతను బాటించుచు, కాంగ్రెసు బోధించిన కార్యకలాపమున నిమగ్నుడయిన మానిసి యత్యంతగౌరవ భాజనుడయ్యెను. వేయేల మహాత్ముని యడుగుజాడలలో దేశస్వాతంత్ర్యమును సంపాదించుటకు గంకణముకట్టుకొనిన వ్యక్తి యొక దేవతవలె నారాధింపబడెను. ఆనాడాతని త్యాగము స్ఫటికనిర్మలము, మనోవాక్కర్మల నొకేతీరుగ నడచి యతని పవిత్రత్యాగమునకు గుర్తయి, కారాగారక్లేశ మనుభవించి యాతడొక స్వార్థరహిత సన్న్యాసివలె నెల్లరచే బొగడబడెను.

కాలముగడచిన కొలదియు కాంగ్రెసు సంస్థ ప్రభుత్వమునందలి పదవులలో ప్రవేశించుటతో కల్మషపూరితమయ్యెను. మహాత్ముడిది కనిపెట్టియే స్వాతంత్ర్యసిద్ధికి దరువాత కాంగ్రెసుసంస్థను రద్దుగావించుటకు బూనుకొనెను. అనేక కారణములచే మనము కోరినదానికన్న ముందుగనే స్వాతంత్ర్యమును సంపాదించితిమి. ఇది లోకమున నొక యపూర్వ ఘటనగ నెన్నబడెను. రక్త ప్రవంతులు ప్రవహించినగాని చేకూడదని విశ్వసించు వారికి అహింసా మార్గమున స్వాతంత్ర్యము సిద్ధించుట నాశ్చర్యమగ్నుల నొనర్చెను.

ప్రపంచమున బలిశాలియగు స్వేచ్ఛను గోరును. ఎవ్వరును గోరి బంధమును నెత్తిపై కెత్తికొనరుగదా! పాశ్చాత్యుల యేలుబడిలో కష్టనష్టము లనుభవించుచున్న భారతజాతి స్వాతంత్ర్యమును సంపాదించుకొని మురిసిపోయినది. తమ కష్టములు గట్టెక్కినవని సంతసించినది. భారతీయుడు ప్రపంచమున తానును స్వేచ్ఛగల పౌరుడనని గర్వముతో దలయెత్తుకొని తిరుగుటకు అవకాశము చిక్కినదిగదాయని యానందించినాడు. కూడుగుడ్డలకై పరపాలనమునందువలె నిక కష్టపడ నవసరము లేదనుకొనినాడు. తనభార్యతో బిడ్డలతో సుఖ

మరియు జీవితము గడుపవచ్చునని కలలు గనినాడు. పాపము! తానెంతగ ఆశలు పెంచుకొనినాడో యంతగ దిగజారిపోయినాడు. స్వాతంత్ర్యము వచ్చిన పిమ్మట నాతని కష్టము లెక్కువైనవి. తినుటకు తిండి సరిగ లేదు. కట్టుటకు సరియైన వస్త్రము లేదు. దేశమున, నీతి, మైత్రి, మర్యాదయనువానికి తావులేకుండ పోయినది. మఱియొక విశేషము, ఏ కాంగ్రెసు సంస్థలు నహర్నిశలు పనిచేసి ధనమును, శక్తిని వినియోగ మొనర్చుటచే బలిష్ఠమని పూర్వము పేరుగాంచెనో, యా సంస్థకు జెందినవాడనని జెప్పకొనుటకు గూడ సిగ్గు పడవలసినంతగ నది కలుషితమయ్యెను. పదవులకై ప్రాకులాట, పొట్టకై పెత్తలాట, అదను గని పెట్టి ధనమును సంపాదించుకొనుట మొదలగు స్వార్థములతో కాంగ్రెసువాదులు పూర్వపు రూపమునే మార్చివేసినారు. నాడు ప్రభుత్వమునెడ ప్రజలకు ప్రేమ నశించినది, తోంటి గౌరవము నశించినది. ప్రభుత్వము దేశాభివృద్ధికి దలపెట్టు కార్యములలో మనసార ప్రవేశించుటకు ఇష్టపడకున్నారు. ఇది పూర్వపు స్థితికి, నేటి స్థితికిని గల వ్యత్యాసము.

ఉపాధ్యాయ సోదరులారా!

ఇట్టి పరిస్థితులలో మన కర్తవ్యమేమి! దేశమునగల ప్రజలందరికంటె మన బాధ్యత యెక్కువగానున్నది. దేశ ప్రజలందఱిలోను మనము చులకనగ జూడబడుచున్నామనుట నే [illegible] కాదు, కాని, నేడు మనము చేయవలసినది క్లిష్ట సమయమునకూడ బాధ్యతాయుతముగ నిర్వర్తించితిమని యితరులు చెప్పకొనుట కనువుగ నుండవలెను. నేడు పెద్దలు ప్రభుత్వ రథమును నడిపించుచున్నవారు. మనకు తోచిన విధమున దేశ ప్రేమనున్నను దృష్టి యందుంచుకొని నడుపుచున్నారు. అనవసరముగ ప్రభుత్వమును చీటికి మాటికి విమర్శించుట [illegible] కార్యములందు గూడ [illegible]. స్వాతంత్ర్యము సంపాదించిన ప్రారంభ సంవత్సరములలో [illegible] ప్రతిదేశము గష్టము ననుభవించి యున్నది [illegible] మన మెఱుగనిది కాదు. కాబట్టి మనము శ్రమించి తెచ్చుకొనిన యీ స్వాతంత్ర్యమును సౌఖ్య [illegible] గా రూపొందించుకొనుటకు శక్తివంచన లేక పాటు పడవలయును గాక. భావిపౌరులు [illegible] [illegible] వారి [illegible] దేశ [illegible] బాధ్యత [illegible]. [illegible] మనస్థితిని [illegible]. [illegible] దేశ భక్తి [illegible] మన కర్తవ్యము, మనము దేశాభివృద్ధి [illegible] [illegible] మనస్ఫూర్తిగ [illegible], దేశమును [illegible] ప్రమాణస్థాయి [illegible] నట్లు మెలగుట [illegible]. [illegible] కార్థికాదిబాధలు మనకున్న [illegible] నిజమే, [illegible] దేశాభివృద్ధికై [illegible] తను సరిగ నిర్వహింతుమని యీ స్వాతంత్ర్య శుభదినమున [illegible] వహింతుము గాక!

—ఉపాధ్యాయసోదరుడు.

[1958 సం॥

నూతన విద్యాప్రణాళిక

గుంటూరుజిల్లా - అమరావతి ఉపాధ్యాయ కేంద్ర కార్యదర్శి నూతన విద్యా ప్రణాళికను గురించి తెల్పుచున్న అభిప్రాయము —

ప్రస్తుతము ప్రభుత్వము వారు నిర్ణయించి శాసించిన ప్రాథమిక విద్యావిధానము నందలి పొరపు వారిదృష్టిలో మిక్కిలి ఉపయోగకరమైనదే కావచ్చును. కాని ఇంగ్లీషులోవున్న "There is a long road between saying and doing." అను సామెతలోని యర్థమును — "Observe danger in what you do." అను నీతిలోని ప్రభావమును గమనించియుండిన బాగుండెడిదేమో? ఈ విధానమును ప్రాథమిక విద్యార్థులకు గాక ఉన్నత విద్యార్థులకు నిర్ణయించి అమలుపరచి యుండిన మిక్కిలి ఫలప్రదముగా కొనసాగుటకు వీలుండెడిది.

ప్రభుత్వము ఈ విధానమును ప్రవేశపెట్టె ముందు జిల్లా, తాలూకా, ఉపాధ్యాయసంఘాల కార్యకర్తలతో సమాలోచనలు జరిపి, తగిన సలహాలు - సహకారాలు - పొందియుంటే యెంతో బాగుండేది. ఎందుకంటే యీ విధానముపట్ల వివిధసంస్థలకు చెందిన పెక్కుమంది ఉపాధ్యాయులు తమ అసమ్మతిని ప్రకటిస్తున్నారు. అంతకూడాను దీని పట్ల ప్రజాభిమానముగూడ అండగా వున్నట్లు కన్పడుటలేదు. కొన్ని పత్రికలుకూడ ఈ విధానాన్ని నిశితంగా విమర్శిస్తున్నవి. స్థానికసంస్థలు కూడా అంతగా సుముఖత చూపుటలేదు. ఈలాటి విముఖతకు ఎన్నో కారణాలుండవచ్చు. నాకు తోచినవి కొన్ని వివరిస్తాను.

ప్రస్తుత విద్యావిధానానికీ, ప్రాథమికవిద్యార్థులవయస్సుకూ, గలసంబంధాన్ని మనముముందుగా గుర్తించాలి. ప్రాథమిక విద్యార్థులు సహజంగా చిన్న వయస్కులు - అజ్ఞానులు - మంచి చెడ్డలను విచక్షింపలేని పసిపాపలు. అని అందరికీ తెలుసు- అట్టివారికోసమే యీ ప్రోత్సాహము.

సాధారణంగా 1 వ తరగతి చదివేవిద్యార్థులు ఐదారేండ్లయినా నిండని వయస్సుగలవారు. వీరికి పలక, బలపము, పట్టుకొనుట చేతగాదు. పుస్తకాన్ని ఎట్లాతెరువవలెనో తెలియదు. ఒకచోట కుదిరికగా కూర్చుండుటకూడా చేతగాదు. వచ్చీరాని మాటలతో, మంచీ చెడ్డా తెలియని చేష్టలతో వర్తించు ఈ చిన్నపాపలు ఏమి వృత్తిపనులు నేర్చుకోగలరు? ఏసాధనముతో పరిశ్రమింపగలరు? ఎంతవరకు శ్రమకోర్వగలరు? ఈలాటి ప్రశ్నలు వీరినిగురించి యెన్నో పుట్టుచున్నవి. వీటికి సమాధానాలు చెప్పి తల్లిదండ్రుల్ని ఒప్పించుట యెట్లు?

ఒకటవ తరగతినుండి 5 వ తరగతివరకు చదివే విద్యార్థులు పదేండ్లకంటె మించని వయస్సు గలవారు. వీరు స్వతంత్రముగా ఏ వృత్తివిద్య నేర్చుకోగలరు? ఎందులో ఉత్తీర్ణులు కాగలరు? వయః పరిమాణాన్నిబట్టి విచారిస్తే ప్రభుత్వంవారి ఆశయము ఫలిస్తుందన్న నమ్మకము కలుగుటలేదు. వయస్సుకు మించిన విద్య చేటు తెచ్చునేకాని మేలు చేయగలుగునా?

అయితే వృత్తికారుల బిడ్డలకు ఇది ఉపకరింపగలదని చెప్పవచ్చు. ఆయంశాన్ని తీసుకొన్నా యీ పసిపాపల సహాయాన్ని తల్లిదండ్రులు అంతగా కోరరు. తగినవయస్సు వచ్చినాక వారంతటవారే నేర్చుకోగలరని వారనుకొంటారు. అంతగా వారి సహాయంకూడా అవసరమైతే ఆయవసరం తీరేదాక వారేతమపిల్లల్ని బడికిపంపకుండా వుంచుకొంటారు. ఇవి మామూలుగా జరుగుతూన్న విషయమే. ఇందుకోసం ప్రత్యేకంగా అనుదినము ఒకపూట బడికి రాకుండ శాసింపవలసిన పనిలేదు. ఇంటిలో అనుక్షణమూ చూస్తూ వుంటారుగనుక వృత్తిదారుల బిడ్డలకు ఆ వృత్తులు సహజంగానే అలవడుతుంటాయి. ఇందుకు ప్రత్యేకశిక్షణ అవసరమే లేదు. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, మేదరి, మొదలైన వృత్తిదారుల బిడ్డలకు ప్రతిదినము ఒకపూట సెలవిచ్చి ప్రత్యేకముగా నేర్పవలెనేమో తెలియదు. అదిగాక ఆయావృత్తిదారులు తమబిడ్డలకు చదువు

కోరుతున్నారుగాని వృత్తి విద్యాశిక్షణము కోరుట లేదు. కాబట్టి వృత్తిదారుల బిడ్డల విషయములో యీ క్రొత్తస్కీము అనవసరమనియే తోచుచున్నది.

ఇక పోతే వ్యవసాయదారుల బిడ్డలకు ఇది యెంతవరకు సహాయపడుతుంది? సాధారణంగా పదేండ్లు నిండని పిల్లలు వ్యవసాయపు పనులకు పనికిరారనుట అందరికీ తెలిసిన విషయమే. కాక పోతే పంటపొలముల కాపుకు, పశువుల మేపుకు, వీరు కొంతవరకు ఉపయోగపడవచ్చు. కాని అందుకు పెద్దలే వుంటారు. వీరికితోడు పాలేరులుంటారు. కూలిజనులుంటారు. ఈపనులకు పిల్లలే వుండాలన్న నియమంలేదు. అసలదీగాక వృత్తిదారులుకాని, వ్యవసాయదారులుకాని, తమబిడ్డలు చదివి యెంతో గొప్పవారు కావాలని కోరుతారు గాని తమవలెనే జీవనోపాధికికూడ చాలని వృత్తులలో నిమగ్నులు కావాలని కోరరు. ఇది మానవ స్వభావం. ఈలాటిస్వభావం. గలవారికి యీస్కీము ఎంతవరకు ఉపయోగపడుతుందో విద్యాధికారులే చెప్పాలి. వారి ఆశయానికి ఇది గొడ్డలిపెట్టుకాగలదేమో అని నాకు సందేహము కలుగుచున్నది.

ఇక పోతే ఏ వృత్తికి చెందని వారిపిల్లలున్నారు. వారు సాధారణంగా బ్రాహ్మణులు, వైశ్యులు. వీరికి వృత్తులతో అవసరమేలేదు. ఎంత శాసించినప్పటికీ కమ్మరము, కుమ్మరము, వడ్రంగము నేత, మొదలైన వృత్తులు వీరు నేర్చుకోరు. ఒకవేళ బలవంతపెట్టి నేర్పినప్పటికీ అది ప్రయోజనకారి గాదు. వైశ్యులకు సహజముగా వర్తకము వృత్తి. అయితే ప్రభుత్వము దీనిని వృత్తిగా పరిగణించుట్లేదు. మిఠాయి, బిస్కత్తులు, మొదలగుతినుబండారములు చేయుట వృత్తిగనిపించుకోదా? కొనుగోలు, అమ్మకప్పుబడులు, వ్యాపారప్రవిద్యలు గావా? వంశపారంపర్యముగవచ్చువీవర్తకము మానివారు ఇతర వృత్తులు నేర్చుకొందురా? ఇక బ్రాహ్మణులకువిద్యార్జనమేవృత్తి. ఇదికాదనిలేదినితోపాటు వారుకృష్యాదికములైన ఇతరవృత్తులు నేర్చినప్పటికీ అవి నిరుపయోగములే. బ్రాహ్మణ వ్యవసాయము శూద్ర సంతర్పణము" అన్నసామెత మరువరానిది ఇక ఎవరికొరకు ఈక్రొత్తస్కీము? దీనివల్ల ముక్కుపచ్చలారని ముద్దుపాపలు బాముకొనే దేమిటి? అదీగాక అందరూ ఈ వృత్తివిద్యలు నేర్చి జీవనోపాధి లభిస్తుందా? అందరూ నేసేవారైతే అందరూ వడ్రంగులైతే-అందరూ కుంభకారులైతే కొనేదెవరు? ఇప్పుడున్న కొద్దిమందికే ఆయావృత్తులవల్ల జీవనము గడవనప్పుడు ఇంతమందికి యెలా గడుస్తుంది? ఇప్పటికే నేత పనివాండ్రు చాలినంత పనిలేక మగ్గాలు మూలబెట్టి మలమల మాడుతున్నారు? వృత్తులలో పోటీ యెంత అరిష్టదాయకమో ప్రభుత్వంయించుక యోచింపవలెను. యీ క్రొత్తస్కీమువల్ల వృత్తులు తారుమారగుట తప్ప ప్రభుత్వమాశించిన ఫలముండదని నావిశ్వాసము.

అయితే ఈ స్కీమును ఉన్నతస్థాయిలో కొన్ని సవరణలుచేసి, దేశాభ్యుదయ దృష్టితో ఉన్నత పాఠశాలలలోను, కళాశాలలలోను, ప్రవేశపెట్టితే ప్రభుత్వాశయము చక్కగా నెరవేరగలదని చెప్పగలను. ఇందుకు తగినవారు ఉన్నత విద్యార్థులుగాని ప్రాథమిక విద్యార్థులు మాత్రము గారు.

ఏమైనప్పటికీ ప్రభుత్వము దేశాభ్యుదయ దృష్టితో ఈ స్కీమును అమలుపరచినది గనుక వ్యక్తిగతాభిప్రాయము లెట్లున్నను శక్తివంచన లేకుండ దీనిని జయప్రదముగా కొనసాగించుటలో ప్రభుత్వముతో సహకరించుట ఉపాధ్యాయుల విధియైయున్నది. దీనివల్ల ఉపాధ్యాయులకు అదనపుచాకిరి తప్పదు. అయినప్పటికీ మనము కిక్కురుమనకుండ చేయవలసినదే. కాని మనకష్టమును గుర్తించి మన జీవనవృత్తిని ప్రభుత్వము కొంతవరకైన హెచ్చింప గలదని నా విశ్వాసము. అట్టి యాలోచనము జరుగుచున్నదనీ, ఉపాధ్యాయులను తగ్గించమనీ, విద్యామంత్రిగారు భాషించుట యెంతయు ముదావహము.

—ఆర్. యస్. నరసింహారావు

:: సప్తమ స్వాతంత్ర్య దినోత్సవము ::

ఆంగ్లేయుల పారతంత్ర్యమునుండి యావద్భారతము విముక్తినొందిన పవిత్ర దినము ఆగష్టు 15 వ తేది, ఆరోజు మనకు ప్రతిసంవత్సరము మహాపర్వదినము. అట్టి పర్వదినములు ఆరుగడచిపోయినవి. నేడు సప్తమ స్వాతంత్ర్యదినోత్సవమును యావద్భారతము జరుపుకొనుచున్నది. కాని యీ మహదానందమునకు పరిపూర్ణత లేదనియే చెప్పవలెను.

ఎందుకందురా ?

కత్తిబట్టకుండ - నెత్తురు చిందకుండ - కదనము లేకుండ - ఆత్మబలముతో పశుబలమునెదిర్చి - అహింసా సత్యశాంతిసాధనములతో ఆంగ్లభరతరాసినొంది - ఈ మహా విశ్వమునకొక క్రొత్తపాఠమును నేర్పి - అఖండవిజయమును సాధించిన అమరజీవి - జాతీయసమరసేనాని - అహింసా ప్రేమమూర్తి - భారతస్వాతంత్ర్య భాగ్యప్రదాత భారతజాతిపిత - గాంధి మహాత్ముడు మనకు దూరమైపోయినాడు. ఆ పవిత్రమూర్తితో కలిసి ఈ మహానందమును అనుభవించు భాగ్యము మనకు లేదు. ఇది తీరని లోపము; ఆరని శోకాగ్ని; శాంతించని సంతాపము; ఊరటలేని యారాటము.

ఇంతేకాదు -

ఈ అహింసా సమరమందు అకుంఠిత దీక్షతో ముందడుగువైచి, తమ సర్వస్వమును దేశమునకర్పించి, త్యాగులై - వీరులై మహాత్ముని యడుగుజాడలనడిచి, స్వాతంత్ర్యరథమును జయప్రదముగా ముందుకు గొనిపోయిన మహారథులు, జాతీయ నాయకులు, ఎందరోయీయారేండ్లలోపల మనకు దూరమైపోయిరి. ఇదికూడ మన యానందపరిపూర్ణతకు కొఱతయని చెప్పక తప్పదు. కాని -

కర్మగతి మరల్ప కర్తలెవరు !

విధి బలీయము.

పుట్టినవాడు గిట్టకమానడు.

సృష్టిధర్మమిట్టిది.

ఒడలు తెగిన జనములకు

తాపమొందరు సాధుజనులు.

అను సుభాషితార్థము నెఱింగి మన మారటం జెందక తప్పదు. ఒకకంట దుఃఖాశ్రువులు, వేఱొకకంట సంతోష బాష్పములు, రాల్చుచునే మనమీయానంద మనుభవింతము.

ఈ పవిత్రసమయమున స్మృతిజీవులైన మహాత్మునకు తదనుయాయులైన మహానాయకులకు మన బాష్పాంజలులు. వారి పవిత్రాత్మలకు శాంతి చేకూరుగాక ! దివ్యులై వారు మన యానందోత్సవమును తిలకింతురుగాక! వారి పవిత్ర పదచిహ్నములు మనకు మార్గదర్శకములై నూతనోత్సాహమును, నిస్స్వార్థదేశసేవా పరాయణతను ప్రసాదించుగాక!

* * *

స్వాతంత్ర్య సమరసమయమున మనలో గుదురుకొన్న సంఘీభావము [illegible] కాలవశమున సడలిపోయినది. ఏ మహాసంస్థ యావద్భారతజాభిమానమును చూరగొని, మహాశక్తివంతమై, దుర్నిరీక్ష్యమైన యాంగ్లప్రభుత్వమును గజగజలాడించి. దేశ స్వాతంత్ర్యమును సంపాదించినదో అట్టిజాతీయ మహాసంస్థ - కాంగ్రెసు - నేడు కలుషితమైనది. స్వాతంత్ర్యము లభించినప్పటినుండి స్వార్థపరత్వము పెచ్చు పెరిగిపోయినది. మహాత్ముని పవిత్ర బోధలు నామమాత్రములగు

చున్నవి. ఖద్దరు వస్త్రధారణ కపటవేష మన్నస్థితికివచ్చినది ఎవరికివారే-యమునా తీరే-అన్నట్లు ప్రతివిషయములోను బహు నాయకత్వము ప్రబలిపోయినది. కువిమర్శలు, కుతర్కములు, బలపడిపోయినవి. ఈర్ష్యాద్వేషములు, పరస్పరావిశ్వాసములు బాధ్యతారహిత ప్రవర్తనములు, దిందు దొరిక్క-సాగినవి. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత స్వర్గసౌఖ్యము లభించునని కలలు గాంచినప్రజానీకమునకు నిరాశనిస్పృహలు లభించినవి. అవినీతి, లంచగొండితనము, ఆశాశము నంటుచున్నవి. అరాజకిత వాతావరణము నూతగాగాని విచ్ఛిన్నకర శక్తులు విజృంభించుచున్నవి. ఈ మహోపద్రవమున కంతటికి ముఖ్యకారణములు. స్వార్థపరత పెచ్చుపెరుగుట ; సరియైననాయకత్వములేకపోవుట. ఈ రెండు తొలగిన గాని దేశము బాగుపడదు.

అయితే—

ఒకప్రభుత్వము మారిపోయి మఱొకక్రొత్త ప్రభుత్వము అమలులోనికి వచ్చినప్పుడు కొంతకాల మిట్టి సంక్షోభములగుట సహజము. అదిగాక దేశవిభజనము వల్ల ఎన్నో విషమసమస్యలు మనప్రభుత్వము నెదుర్కొన్నవి. వీని నరికట్టుటకే ప్రభుత్వ మింతవఱకు నుక్కిరిబిక్కిరియైనది. ఇక నిర్మాణ కార్యక్రమమునకు పూనుకోగలదని పనమాశింపవచ్చును.

కాని—

కొన్నికొన్ని జాతీయ సమస్యలపట్ల ప్రభుత్వము మ్రగ్గిగాగాని, పక్షపాతముతోగాని. ప్రవర్తింపరాదు. ఇది చక్క-బడిన నాడు సమస్త విషయములు చక్క-బడగలవు. ప్రభుత్వ విధానమునందు కొన్ని లోపములున్నను మొత్తముమీద అది సాధించిన విషయములు జగన్నతిగాంచినవి.

ఏమైననేమి ?

ప్రస్తుతము ప్రజానీకమునందలము కొన్న నిరాశా నిస్పృహలను, అవిశ్వాసమును, వెంటనే తొలగించి ప్రభుత్వము దేశాభ్యుదయ కారకములైన వివిధజాతీయ ప్రణాళికలను అమలుపఱుపవలెను. అవినీతిని రూపుమాపి అభ్యుదయ పథమున పరిపాలనా శకటమును పరుగెత్తింపవలెను. మహాత్ముడు గన్న కలలు సార్థకము గావలెను. ఆయన తపోబలముచే సంపాదింపబడిన స్వాతంత్ర్యము రామరాజ్యమును నిర్మింపగలిగినప్పుడే ఆ మహాత్ముని పవిత్రాత్మ సంతోషింపగలదు; మనను నాశీర్వదింపగలదు.

ఈ మహాకార్యమును జయప్రదముగా నిర్వహింపవలెనన్న ప్రభుత్వముతో ప్రజలు గూడ సహకరింపవలెను ప్రజాసహకారమే ప్రభుత్వమునకు ప్రాణము. ప్రజలు వేఱు. ప్రభుత్వము వేఱు. - అన్న భావము నశించినప్పుడే మనది నిజమైన ప్రజాప్రభుత్వమనిపించుకొనును. అట్టి యుత్తమస్థితిని పొందగలిగిననాడు మనకు నిజమైన స్వాతంత్ర్య దినోత్సవము.

ఈ మహా పర్వదినమున మా సోదర ప్రజానీకమునకు నేమందిచ్చు శుభసందేశ మిదియే! అచిరకాలములోనే రాష్ట్రస్వాతంత్ర్య దినోత్సవముగూడ జరుపుకొను భాగ్యము మనకు లభించుగాత!

జై హింద్ ! వందేమాతరం !

—సంపాదకుడు

[1958 ; సం॥

రికార్డు షీటు

జూన్, జూలై నెలలో ఎలిమెంటరీస్కూళ్ళు, హైస్కూళ్ళు, కాలేజీలు, ఇవన్నీ కిటకిటలాడుతూవుంటాయి. ఎలిమెంటరీస్కూళ్ళనుంచి హైస్కూళ్ళకు; హైస్కూళ్ళనుంచి కాలేజీలకు, విద్యార్థులు తండోపతండాలుగా పరుగులెత్తుతూవుంటారు. హైస్కూళ్ళనుంచి కాలేజీలకు వెళ్ళే విద్యార్థులు ఉన్నతపాఠశాలను విడిచినట్లు ప్రభుత్వమిచ్చేడి యోగ్యతాపత్రము (Secondary School Leaving Certificate) సంపాదించనిదే కాలేజిలో ప్రవేశించుటకు వీలులేదు. మరియు ఆ సర్టిఫికేటునందు కాలేజివిద్యకు అర్హుడు Eligible for college studies అనువిషయము కూడా వ్రాయబడవలెను. ఇక ఎలిమెంటరీస్కూళ్ళనుండి హైస్కూళ్ళకు పోయి చేరు విద్యార్థుల విషయము ఆలోచిద్దాం. ఎలిమెంటరీస్కూలులో విద్యార్థి క్రమముగ చదువుచు, ఐదవతరగతి కోర్సును పూర్తిచేసి, ఆ పరీక్షయందు కృతార్థుడై విద్యార్థి చదివిన పాఠశాల హెడ్మాష్టరువద్దనుంచి రికార్డుషీటు తీసుకొనవలెను. మరియు విద్యార్థి హైస్కూలులో చదువు ప్రవేశపరీక్షయందుత్తీర్ణుడు కావలెను. ఇట్లు జరిగినప్పుడు మాత్రమే ఆ విద్యార్థిని మొదటిఫారమునందు ప్రవేశింపజేయవలెనని ప్రభుత్వనిబంధన. కాని యీ నిబంధన ప్రకారము జరుగుచున్నదా? చాలచోట్ల యిట్లు జరుగుటలేదు. ఎలిమెంటరీస్కూలులలో మూడు, నాలుగు, అయిదు, తరగతులయందు విద్యార్థులు ఎవరివద్దనో ప్రయివేటు చదివినట్లు సర్టిఫికెటును సంపాదించి అనేకక్రమములకులోనై హైస్కూలులో ప్రవేశించుచున్నారు. సంఖ్య (Roll) కొరకువీరిని హైస్కూళ్ళలో ప్రవేశింపజేయుట జరుగుచున్నది. ఇట్టివిద్యార్థులు పునాదిలేని విద్యను నేర్చుటచే విద్యాపరిమితి (Standard Edncatin) నశించుచున్నది. ఇందువలననే విద్యార్థులు పలుమారులు పరీక్షలలో తప్పిపోవుటకు అవకాశమెక్కువగ కలదు. ఈప్రైవేటు అడ్మిషనుల వలన ఇన్ని నష్టములు కలుగుచున్నవి.

మరియు ప్రాథమికపాఠశాల యందలి రికార్డుషీటునకెట్టివిలువయును లేకుండుటయే గాక, దానినిర్వాహణ విషయమై ఉపాధ్యాయులకు శ్రమతప్పుటలేదు. ఈవిషయమును గూర్చి పెక్కుమంది ఉపాధ్యాయులు తీర్మానములద్వారా ప్రభుత్వదృష్టికి తెచ్చియున్నారు. ఇట్టివిషయముల శ్రీ ప్రభుత్వము వారు ఉపేక్షించుట సమంజసము కాదని మనవిచేయుచున్నాము. శ్రీ ప్రభుత్వమువారు యీప్రైవేటు అడ్మిషనుల నరికట్టి ప్రతివిద్యార్థియు తప్పక ప్రాథమికవిద్యను పూర్తిచేయవలెనని శాసించి, రికార్డుషీటుకు తగినవిలువ నొసంగవలెనని ప్రార్థించుచున్నాము. జైహింద్.

—శ్రీపూంపల్లి నారాయణాచార్యులు

తేడా ఏమిటి ?

ప్రసాదరావుగారు ధనికులు. పెద్దమేడ, నౌకర్లు మహాభోగంగావుంది వారిపని. తాతముత్తాతలనుండి తరతరాలుగావస్తున్న ఆస్తిబాగావుంది. దాన్ని పెద్ద వడ్డీలకుఇచ్చి లక్షలార్జిస్తున్నాడు, పొలాలు నాలుగయిదు ఇళ్లున్నాయి. వాటిమూలంగా బోలెడద్దె వస్తుంది దానితో నిశ్చింతగా కాలుమీద కాలువేసి జమీందారు వైభవాన్ని అనుభవిస్తున్నారు.

ప్రసాదరావుగారిభార్య కామాక్షమ్మ. వారికి లేకలేక పుట్టాడు ఒకేఒకపుత్రుడు ప్రతాప్ కావలిసినంత ఆస్థి. దానికితోడు ఒక్కడే కొడుకు ఇక తల్లిదండ్రులకు ఆకొడుకుపైగల మమకారము వేరేచెప్పాలా ? కామాక్షమ్మగారికి ప్రతాపంటే అమితమయినముద్దు. అబ్బాయిమీద ఈగనన్నా వాలనీయదు. మనవాడు ఎన్ని వెధవపనులు చేసినా "చిట్టిబాబు చాలమంచివాడు. ఇంకెప్పుడు అటువంటి పనిచేయడు" అని సమర్థిస్తుంది.

ఇక ప్రసాదరావుగారు ప్రతాపునుకల్లెత్తిమాట అనరు, ఒక గడియసేపు ప్రతాప్ కనబడకపోతే పంచప్రాణాలు పైకేపోతాయి. ధనవంతులబిడ్డడు. దానికితోడు గారాబుపట్టి. అటువంటప్పుడు ప్రతాపుగారి ప్రతాపం వేరేచెప్పాలా ? అతడు చేసే అల్లరికి అంతులేదు. ఇవతల తల్లిదగ్గరా, అవతల తండ్రిదగ్గరా ఒకరికి తెలియకుండా ఒకరిదగ్గరడబ్బు గుంజుతూ ఇష్టమొచ్చినట్లు ఖర్చుచేస్తుంటాడు. మహాప్రభువులా ధనలక్ష్మి అతనిజేబులో మూలుగుతూ వుండవలసినదే. బెల్లంవుంటే చీమలకుకొదువా ? అటువంటప్పుడు మనవాడికి స్నేహితులకేంకొదవ ? చక్కగా పుస్తకాలు చేతపుచ్చుకొని ఠీవిగా బడికి పోయి, క్లాసులో నచ్చినంతసేపువుండి, నచ్చనప్పుడు మిత్రులతోపాటు ఉడాయించి ఏహోటలుకో, ఏసినిమాకో వెంచేస్తూవుంటాడు. ఇదీమనవాడి చదువు.

డబ్బుకలవాడు, కావలసినంతస్వేచ్ఛ, నిశ్చింతగా చదువుకోవచ్చును. అయినా సరస్వతి అంటితేగా ? లక్ష్మిఉంటే సరస్వతి వుండదు. సరస్వతి వుంటే, లక్ష్మి ఉండదు. చదువంటే మనవాడికి తాచుపాములావుంటుంది.

వారిది ఒక బీదకుటుంబం. చంద్రయ్య ఆ ఇంటి యజమాని. చంద్రయ్య చాలా మంచివాడు. సంఘంలో గౌరవంగా బ్రతుకుతున్న వ్యక్తి. ఉదాత్తభావాలు గలవాడు. ఒక మిల్లులో కూలి పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకపోతున్నాడు. చంద్రయ్య మంచిప్రవర్తనకు ఆ మిల్లు కూలీలంతా అతణ్ణి తమ నాయకునిగా ఎన్నుకొని గౌరవిస్తూ వుంటారు.

అతనిభార్య రాధ. ఉత్తమ ఇల్లాలు. వున్నంతలో లోటులేకుండా గడుపుకపోతుంది సంసారాన్ని, పిల్లల పోషణలో తగు జాగ్రత్త తీసుకుంటుంది. వారిని తగిన అదుపులోవుంచి చెడుమార్గంలో ప్రవర్తించకుండా వుండేటట్లు వేయికళ్ళతో చూస్తూ వుంటుంది.

వారికి ఇద్దరు మగబిడ్డలు. ఒక ఆడపిల్ల. పెద్దవాడు గోపి; రెండవవాడు చంద్రం; మూడవది లక్ష్మి. పెద్దవాడు గోపి ముమ్మూర్తులా తండ్రి పోలిక. నడవడికలో మంచితనంలో తండ్రికి తగిన బిడ్డడు.

చంద్రయ్య తన బిడ్డలకు మంచి చదువులను చెప్పించాలనీ, వాళ్ళకు వుద్యోగాలు వస్తే చూచి ఆనందించాలనీ, తనవలె ఈ కష్టకర మిల్లు కూలీ గాకుండా తనబిడ్డలు విద్యావంతులై సంఘంలో ఉన్నత స్థానాన్ని పొందాలని, ఆశిస్తూఉంటాడు. ఆ నిశ్చయముతో వచ్చే కొద్దికూలితోనే బిడ్డలను చదివిస్తున్నాడు.

గోపి హైస్కూలులో చదువుతున్నాడు. తన మంచి నడవడికతో అందరి అభిమానాలకు పాత్రుడయ్యాడు. ప్రతి పరీక్షలోనూ అతడు ప్రథమ శ్రేణిలో ప్యాసవుతూ వచ్చాడు. అతనికి కావలసింది విద్య; తాను విద్యార్థి, విద్యను

అర్థిస్తూ తను బడికి పోతున్నాడు. ఉపాధ్యాయులు చెప్పేది శ్రద్ధగా విని, ఆకళింపు జేసుకొంటాడు. అంటే అతనికి ఇతర విషయములతో నిమిత్తము లేదు. తాను విద్యను అర్థిస్తూ బడికి పోతున్నాడు కాబట్టి తన కర్తవ్యాన్ని తాను గుర్తించి, ప్రవర్తించడం విద్యార్థివిధి. గోపీ తనవిధిని గుర్తించి పని చేస్తున్నాడు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తోంటే తన ఇష్టమొచ్చినట్లు సంచరించక వారు తనకై ఎందుకు అంత కష్టపడుతున్నారో గుర్తించి, తన ధర్మాన్ని తాను నిర్వర్తిస్తున్నాడు. అతడే గాదు. ప్రతి విద్యార్థి తన విద్యుక్తధర్మాన్ని తానుగుర్తెరిగి పనిచేయవలసివుంది అప్పుడే విద్యార్థి, విద్యను సరియైన మార్గంలో అలవర్చుకోగలుగుతాడు.

పరీక్షలు దగ్గరకొస్తున్నాయి. అందరూ పరీక్షలకు శ్రద్ధగా చదువుతున్నారు. ఇక ప్రతాప్ స్టడీగురించి వేరే చెప్పాలా? వారికి నాలుగిళ్ళున్నాయి. అందులో ఒక గది మనవాడి స్టడీకి ప్రత్యేకింపబడింది. అందు మనవాడు మిత్రమండలితో పరీక్షలకు గట్టిగా చదువుచున్నాడు. ఇక వారు చదివే చదువుకు అంతు లేదు. అందరూ ఎలా లేదన్నా తొమ్మిదిగంటలకు ఆగదికి చేరుకొంటారు. మరి ఒక అరగంట ఒకరినొకరు పలకరించుకోవడంతోనూ, కుశలప్రశ్నలతోను, గడచిపోతుంది. ఇక వారు చదువు మొదలు పెట్టేటప్పటికి తొమ్మిదిన్నరో, పదో, అవుతుంది. ఇక వారు చదివేదివారికే తెలియకుండా కల్పించేస్తూ, వుంటారు. అందులో మళ్ళీ సినిమాగొడవలూ, లోకాభిరామాయణము, జరుగుతూ వుంటుంది. ఒక అరగంట అలా చదివేటప్పటికి రెప్పలు మూతలు పడుతూవుంటాయి. దాంతో తలోక కప్పు, టీ, చప్పరించి, కునుకుతూ, జోగుతూ, మరి ఒక అర గంట గూడ్సుబండి సాగినట్లుగా సాగిపోతారు. ఇంతలో ఎవడో అంటాడు "ఇక చదువు చాలండిరా తెల్లవారు ఝామున లేచి చదువుదా"మని దాంతో అలారం గడియారాన్ని ఏ నాలుగు, అయిదుగంటలకో పెట్టి, పక్కలుసర్ది పడుకుంటేటప్పటికి పన్నెండో, ఒంటిగంటో దాటుతుంది. ఇంతాచేస్తే వారు చదివింది వారికే తెలియదు. ఇక తెల్లవారు ఝామున గడియారం ఎంతసేపని రొదచేస్తుంది పాపం? దానికి నోరునొప్పిపుట్టి అదిఊరుకోవలసిందే గాని మనవాళ్ళు లేస్తేగా! ఇక వారు లేచేటప్పటికి ఏడో, ఎనిమిదో, అవుతుంది. దాంతో పుస్తకాలు చంకను బెట్టుకొని ఇళ్ళకు వుడాయిస్తారు.

ఇలా చదువుతే ఇక వాళ్ళేం ప్యాసవుతారు. రాత్రి అంతా మనవాళ్ళు చేసిన ఘన కార్యానికి కళ్ళు చింతనిప్పుల్లా తయారవుతాయి. అవి మనవాళ్ళు తెల్లవార్లూ కష్టపడి చదివారని తెలిపే సర్టిఫికెట్ అన్నమాట. చింతనిప్పులాంటి కళ్ళతో తమ బిడ్డలు ఇళ్ళకు చేరుకొనేటప్పటికి పాపం ఆతల్లిదండ్రులు తమబిడ్డలు బాగా చదువుతున్నారని ఉబ్బి తబ్బిబ్బయి పోతారు ఇంతాచేస్తే పరీక్షలో వారికి తుదకు కళ్యాణమే అవుతుంది. దాంతో అగ్ని పర్వతం బ్రద్దలయినట్లయి, గుండెలు జారిపోతాయి. ఆ తల్లిదండ్రులు మా వాళ్ళు కష్టపడే చదివారు కాని పోయింది. దానికేంచేస్తాం అంటారు. ఇంకో లంచాలిచ్చి తమపిల్లల్ని పాసు చేయిస్తూ ఉంటారు. ఇటువంటి చదువు చదివి ఏం ప్రయోజనం? ఆరోగ్యానికి భంగం కాని ఒక పూరిపడిసెలో ఒక మారు మూల చిన్నదీపపు వెలుతురులో నిశ్చలంగా ప్రశాంతమనస్కుడై చదువుసాగిస్తూ వుంటాడు గోపీ. ఎంతసేపు చదివితే ఏం? చదివింది సూటిగా మనస్సుకు తాకేటట్లు, అది ఎప్పటికీ మరువకుండా వుండేటట్లు చక్కగా అర్థంచేసుకొని చదువుతాడు.

అదీ చదవవలసిన విధానం. అంతే గాదు. అతడు ఎప్పుడూ పరీక్షలకు సిద్ధంగానే వుంటాడు. పరీక్షలు దగ్గరకొచ్చాయి - కష్టపడి రాత్రి పగలనక చదవాలి అని అతనికి బెంగ లేదు. ఎందుచేత? - అతడు ఎప్పుడూ చదువుతూనే వుంటాడు. ఎప్పుడూ పరీక్షకు సంసిద్ధంగానే వుంటాడు. కొందరు విద్యార్థులు పరీక్షలు దగ్గరకు వచ్చేవరకు పుస్తకము చేత పట్టరు. తీరా పరీక్షలు దగ్గరకు వచ్చినతరువాత రాత్రి, పగలు తెలియకుండా చదువుతారు. దాంతో వారికి వంటబట్టేది చదువు కాదు - జబ్బు. దాంతో పరీక్షలకు కూడా హాజరు కాలేని పరిస్థితి ఏర్పడుతుంది. అటువంటిది కాదు మన గోపీ చదువు.

ఆ నాడు ప్రతాప్ కళ్ళు చింతనిప్పుల్లాగున్నాయి. రెండురోజులనుండి రెండాటలు సినిమాకుపోవడం మూలంగా కళ్ళు వేడెక్కింది. ఇక ఆ తల్లిదండ్రుల ఆరాటం వేరే చెప్పాలా? ఆతల్లిపడే బాధకు అంతులేదు. అంతగా చదవకురా నాయనా! ఆరోగ్యం చెడిపోతుంది. అయినా ఆ వెధవ పరీక్షలు పాసవకపోతే పుట్టిమునిగిపోతుందా ఏం" అంటుంది ఆమాతృమూర్తి.

డబ్బుంటే మాత్రం విజ్ఞానాన్ని ఆర్జించడానికేం తల్లిదండ్రులనుబట్టి వారిబిడ్డలుకూడా తయారవ్వ

తారు. కామాక్షమ్మ చదువురానిది. ప్రసాదరావు గారిదికూడా ఓనమాలచదువే. ఏదో తాతముత్తాతలు ఆర్జించిపోయారు. దాంతో సుఖంగా గడిచి పోతుంది. అందుచేత విద్యవిలువ తెలియని ఆ మూర్ఖపు తల్లి చదువుమూలంగా తన బిడ్డయొక్క ఆరోగ్యం పాడవుతుందని విచారిస్తుంది. అంతేకాదు "కావలసినంత ఆస్తివుండగా చక్కగా తినితిరక్క ఎందుకొచ్చినఅవస్థ" అంటుంది. "చదివినవాళ్ళంతా వేలూ లక్షలూ, గడించేస్తున్నారా" అంటుంది.

ఆసంవత్సరం ప్రతాపు పరీక్షలలో ఫెలయ్యాడు అంతటితో చదువుకు స్వస్తిచెప్పాడు ప్రతాపు. దాంతో చల్లబడింది ఆతల్లిమనస్సు. ఇకమనవాడు ఎగిరిగంతేశాడు. ఇక అతనికి కావలసినంత హాయి. చక్కగా తినితిరగడమే. డబ్బుండికూడా విద్యకు దూరమయ్యాడు ప్రతాపు.

గోపి ఆసంవత్సరం పరీక్షలలో ఉత్తమశ్రేణిలో ప్యాసయ్యాడు. ఆసంవత్సరముతో హైస్కూలు చదువుముగిసింది. ఇకతాను కాలేజీలో ప్రవేశించబోతున్నాడు అనితలంచుకొంటే కాలేజీభవనాలు అందులో లెక్చర్లుచెప్పేవి తాను శ్రద్ధగావింటున్నట్లు దృష్టిపథంలో గోచరించింది. గోపి శరీరం ఆనందంతో పులకరించింది.

ఇక ఆతండ్రిఆనందానికి మేరలేదు. ఆనాటినుంచి ఉత్సాహంతో మిల్లుకు పోయాడు. మిల్లులో పని చేస్తున్నాడేగాని అన్నీ తనకొడుకు చదువుతలంపులే. తనకొడుకు కాలేజీలో ప్రవేశిస్తాడు. బి.ఎ.లు, యం.ఏ.లు, ప్యాసవుతాడు. పెద్దవుద్యోగంచేస్తాడు; తన కష్టంఫలిస్తుంది; తనఆశలు నెరవేరుతాయి అన్న ఆనందంలో అతని హృదయం ఉరుకలు తీస్తోంది ఆతన్మయత్వంలో ఒళ్ళు తెలియలేదు. చంద్రయ్యకు అంతే అంతా రెప్పపాటులో జరిగిపోయింది. గాలి మేడలు కూలిపోయాయి. కారుమబ్బులు కమ్ముతున్నాయి. అంతా దుఃఖసముద్రములో మునిగి పోయారు. చంద్రయ్యశరీరం ఆ భయంకరమిల్లు చక్రాలలో నలిగిపోయింది. అంతా కారుచీకటి అంతా అగమ్యగోచరం.

చంద్రయ్యమరణంతో అంతా తారుమారయింది. గోపి గాలిమేడలు పాతాళలోకానికి కృంగిపోయాయి. కుటుంబ పోషకుడయిన తండ్రి మరణించాడు. తన భావి అభివృద్ధినికోరే తండ్రి మరణించాడు. కుటుంబపోషణ ఎలాజరుగుతుంది? తను ఎలాచదువుతాడు. విద్యాదాహం అతనికి ఇంకాతీరలేదు. కాని చదువు ఎలా సాగుతుంది? ఒక్క తల్లిమూలంగా ఈ కుటుంబ పోషణ ఎలాజరుగుతుంది. చదువుమానలేడు. మానకపోతె సంసారం గడవదు. ఇక గత్యంతరం లేకపోయింది గోపికి. ఒక ఆఫీసులో చిన్న గుమస్తాగా చేరాడు.

ఎంతటి విద్యావ్యామోహం, ఎంతటి పిపాస, వుంటేమాత్రం ఏమిచేస్తాడు. పాపం గోపి? ఆర్థిక మాంద్యం అతని విద్యకు అడ్డగించింది. కడగండ్లు అతనిని కృంగదీశాయి. తీరని ఆశలతో అలాగే పని చేస్తున్నాడు. కాని ఆ వ్యామోహం అతనిని వీడలేదు. నాడు తను ఆశించిన కోరికలు అతని హృదయంలో నిల్చిపోయాయి. ఇప్పుడు తనతోడిస్నేహితులు హైస్కూల్చదువువదలి కాలేజీలకు ఎగబ్రాకుతున్నారు. తాను నిర్భాగ్యుడు. విద్యాదేవతకు దూరమయ్యాడు. తన ఆశలు అడియాశలయ్యాయి. తాను కట్టిన గాలిమేడలు కూలిపోయాయి. ఆ తలంపుతో కృంగిపోయేవాడు. కాళీగా వున్నప్పుడు అలా కాలేజీ భవనాలకుపోయి ఏదోతీరనిబాధతో పిచ్చివానిలాగ దుఃఖబాష్పములను రాల్చేవాడు. ఆవిచారం, ఆబాధ, అతన్ని ఎప్పుడు వెన్నంటుతూనేవుంటుంది.

గోపిలాంటివాళ్ళు, ముందు అభివృద్ధిలోనికి రావలసినవాళ్ళు, దేశంలో ఎంతమంది దారిద్ర్య సాగరంలో మునిగి పైకిరాలేకున్నారో! ఈవిధంగా ఆసాగరంలో ఎందరు మునిగితేలుతూ వున్నారో!

గోపి, ప్రతాప లిద్దరికి తేడా ఏమిటి? ఇద్దరూ విద్యాదేవతకు దూరమయ్యారు. గోపి ఆర్థిక మాంద్యంతో కుటుంబ కష్టాలతో దూరమయ్యాడు. కాని ప్రతాప్? ధనమదంతో కళ్ళుగానక చదువుల తల్లిని కాలదన్నాడు. ఇదే ఇద్దరికి తేడా.

సం బ్రహ్మయ్యలింగం,

వివేక ప్రశ్నలు

౧. ఒక్క పురము పేరొప్పు మూడక్కరముల ;
ఆది రెండు "అంతము" నకు - నర్థమగును ;
తల్లక్రిందుగ చదివిన - "తల్పము" నకు
అర్థమగు; నట్టి పురమును - నరసి చెప్పుడు.

—శ్రీ కొమలనాటి హనుమచ్ఛాస్త్రి - గంగవరం.

౨. ఒక్క పదమున రొప్పు నాల్గక్కరములు ;
అదియు విసరింప భూమికి నర్థమగును ;
"శతక మొక్కటి - ఒక మహాసాధ్వి - బుద్ధి -"
అందిమిడి యుండు ; పేర్కొను డట్టిపదము.

—శ్రీమతి గౌతమ ఆత్రేయి - గుంటూరు.

జూన్ నెల చిత్ర ప్రశ్నలు

(1953 సం॥ జూన్ నెల సంచికలో ప్రకటింపబడిన)

వివేక ప్రశ్నలు

అను చిత్రప్రశ్నలకు సమాధానములు

౧. కరణము. ౨. బాలసరస్వతి.

* * * * *

చందా నెం.	రెండు ప్రశ్నలకు సరియైన జవాబులు పంపినవారు
598	వి. జాన్ గారు - కార్యదర్శి - కేంద్ర. ఉపా. సంఘం - కోనాయపాలెం
432	కట్నాయకుని సింహాచలం గారు - మేనేజరు - తొండుమ
378	దోశల తమ్మిశెట్టిగారు - టీచరు - కింతలవానిపేట
385	రాజాం రామమూర్తిగారు - బేసిక్ టీచరు - చోళ్ళపదం
452	యం. శ్రీరాములుగారు - హెడ్మాష్టరు - దేవరాయపల్లి
459	ఆర్. సుబ్రహ్మణ్యంగారు - టీచరు - బండార్లంక
69	తూమల అప్పలనాయుడుగారు - బేసిక్ హెడ్మాష్టరు - నడిమికెల్ల
	నీలబోయిన అప్పలస్వామి - 8 వ తరగతి విద్యార్థి - కంబర
	మూడడ్ల రామమూర్తినాయుడు - 8 వ తరగతి విద్యార్థి - కంబర
341	భోగాపురపు సీతారామస్వామిగారు - హెడ్మాష్టరు - కొట్టక

30 వీరాల రమణయ్య - 8 వ తరగతి విద్యార్థి - వల్వేరు
333 ఆణివిళ్ళ అచ్యుతరావుగారు - శంఖవరం
464 అల్లంరాజు సూర్యారావుగారు - హెడ్మాష్టరు - శృంగవరము
521 అల్లంరాజు బంగారంగారు - అమలాపురము
560 వాడ్రేవు శేషగిరిరావుగారు - అమలాపురము
77 దుంప రామమూర్తిగారు - చింతపల్లిపేట - ట్రైనింగ్ గరివిడిదరి
230 రేగిడి సత్యనారాయణగారు - మేనేజరు - కోటిపాం
ఎ. యల్. నరసరాజుగారు - టీచరు - గవేళల్లు
63 బి. హెచ్. పాత్రుడుగారు - హెడ్మాష్టరు - జగన్నాథవలస
572 ఆర్. దివాకరరాజుగారు - టీచరు మేనేజరు - రేగటిపల్లి
బలివాడ మన్మథరావుగారు - టీచరు - తమరాం
340 వి. సూర్యప్రకాశరావుగారు - హెడ్మాష్టరు - ఆరవపాలెం
214 పూలపల్లి నైనారాచార్యులుగారు - హెడ్మాష్టరు - వైకుంఠలక్ష్మీపురం
606 కలిదిండి సత్యనారాయణరాజుగారు - టీచరు - మొయిద
398 ఏలూరి సీతారాంగారు - బేసిక్ టీచరు - సిద్ధాంతము
కుప్ర సత్యనారాయణ - 8 వ తరగతి విద్యార్థి మెరకచామవరం

మొదటి ప్రశ్నకు మాత్రమే

391 భారతులఆంజనేయ శోభనాద్రిశర్మగారు - టీచరు - శనివారపుపేట
310 ఎ. సీతారామస్వామిగారు - హెడ్మాష్టరు - సుబ్బవరం
గుంటూడి హనుమంతరావుగారు - శనివారపుపేట

పదపూరణము - సమాధానములు


1,5	సంఖ్యలు	వరుడు	3,7	సంఖ్యలు	పురుడు
2,6	సంఖ్యలు	వరుడు	4,8	సంఖ్యలు	నిరుడు

చందానెం సరియైన జవాబులు పంపిన విద్యార్థులు

180 చి॥ దుంపనారాయణమూర్తి - విద్యార్థి - చింతపల్లిపేట - ట్రైనింగ్ గరివిడిదరి
521 చి॥ బంగారం - అమలాపురము
560 చి॥ శేషగిరిరావు - అమలాపురము
చి॥ కుప్ర సత్యనారాయణ - 8 వ తరగతి విద్యార్థి - మెరకచామవరం
చి॥ శ్రీమతి కుప్పిలి కృష్ణవేణి 7 వ తరగతి విద్యార్థిని - శంబర
చి॥ శ్రీమతి కుప్పిలి కనకరత్నం ,, ,, శంబర
చి॥ అరసాడ కేశవరావు - 8 వ తరగతి ప్రయివేటు విద్యార్థి - పెదనాయుడుపాలెం
చి॥ లాలం సత్యనారాయణ - ప్రయివేటు విద్యార్థి - పెదనాయుడుపాలెం
చి॥ సుబ్బవరపు అప్పలనాయుడు డిటో డిటో
చి॥ సుబ్బవరపు స్వామినాయుడు డిటో డిటో
చి॥ నారపాడు దేవుడు డిటో డిటో
చి॥ యస్. వి. సుధాకరరావు విద్యార్థి ఉండి

పదపూరణము

[విద్యార్థులు మాత్రమే దీనిని పూరింపవలెను చందాదారులు కానివారు తప్పనిసరిగా రెండు అణాల తపాలాబిళ్ళలు పంపవలెను. లేనిచో వారి పేర్లు ప్రకటింపబడవు.]



సూచన:-మధ్యనున్న 'త్ర' అక్షరమును కలుపుకొని యీ క్రింద తెలిపిన అర్థములకు సరిపోవునట్లు ఆయా సంఖ్యల పదములను పూరింపవలెను.

పదము	అర్థము
1,5 సంఖ్యలు	ఒక తెలుగు నెల
2,6 సంఖ్యలు	గొడుగు
3,7 సంఖ్యలు	కన్ను
4,8 సంఖ్యలు	ఆకు

— శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం,
టీచరు-బండార్లంక.

వింతపదములు - పొడుపుకథలు

[తమ్ముళ్లూ ! చెల్లాయిలూ ! ఈ క్రింద కొన్ని వింతపదములు, పొడుపుకథలు, ఉన్నవి. వీటి సమాధానాలు చాలగమ్మత్తుగా ఉంటవి. మీరందరు వీటిని చక్కగా నేర్చుకోండి. మీకు తెలిసిన పొడుపుకథలుంటే వ్రాసిపంపండి. అయితే అవి చాల గమ్మత్తుగా - క్రొత్తవిగా ఉండాలిసుమా!]

పదము	జవాబు	పదము	జవాబు
వలకానివల	నవల	వరికానివరి	గోదావరి
కరముగానికరము	నూకరము	రసముకానిరసము	నీరసము
మండలముగానిమండలము	కమండలము	గళముకానిగళము	మంగళము
కీలుగానికీలు	వకీలు	రంగముగానిరంగము	సారంగము
కారముగానికారము	ఘీంకారము	పత్రికానిపత్రి	జాపత్రి
రాజుకానిరాజు	తిరాజు	సారముకానిసారము	కాసారము

— శ్రీమతి గౌతమ ఆత్రేయ - గుంటూరు.

కంటికి కన్పడదు, చేతికిచిక్కదు	గాలి
తానుచూడలేదు ; ఇతరులకు చూపించును	దీపము
విశ్వమంతా ఒక్క అక్షరములో నున్నది	శ్రీ
అమ్మ అంటే మూసుకొంటవి / అయ్య అంటే తెరుచుకొంటవి	పెదవులు
చెవులు మెలిపెట్టి సాగదీస్తే / చక్కగా పాడుతుంది	వీణ
మిద్దెమీద కుంకుమ ముద్ద / అందరికి కన్పడుతుంది నాకు కన్పడదు	బొట్టు

కూర్పరులు:— 1. ఎ. అశ్వత్థరాజు. 2. ఎ. యల్. నరసరాజు

మద్రాసు ప్రాథమిక విద్యానిబంధనలకు సవరణలు

1. మద్రాసు - ఫోర్టుసెంటు జార్జిగెజెట్ ప్రకటన : 11 మార్చి 1953
ప్రాథమిక పాఠశాలల రికగ్నిషను - ప్రభుత్వ సహాయములకు సంబంధించిన నియమములకు సవరణ
(జి. ఒ. నెం. 441 ఎడ్యుకేషన్ 4 మార్చి 1953)

స వ ర ణ

1939 ఆగస్టు 21 వ తేదీన ప్రకటించబడిన విద్యాశాఖవారి నెం. 243 నోటిఫికేషనులోని వయోజన విద్యాపాఠశాలలకు చెందిన 6 వ చాప్టరులోని 5 వ నిబంధనకు ఈ క్రింది సవరణ చేయబడినది.

గమనిక:— వయోజనవిద్య ఉపాధ్యాయ సర్టిఫికెట్టులులేని ఉపాధ్యాయులను 31 మే 1954 వరకు ఉపాధ్యాయులుగా నియమించుకొనవచ్చును.

— కె. ఎమ్. ఉన్నిథాన్,
ప్రభుత్వ కార్యదర్శి.

2. మద్రాసు - పోర్టుసెంటుజార్జిగెజెట్ ప్రకటన : 25 మార్చి 1953
ప్రాథమిక పాఠశాలల రికగ్నిషను - ప్రభుత్వసహాయములకు సంబంధించిన నియమములకు సవరణ.
(జి. ఒ నెం, 553, ఎడ్యుకేషన్, 19 మార్చి 1953)

స వ ర ణ

1939 ఆగస్టు 29 తేదీ పోర్టుసెంటుజార్జిగెజెట్ పార్టు 1-బి లోని 556-58 పేజీలలో ముద్రితమై 21 ఆగస్టు 1939 తేదీన ప్రకటించబడిన విద్యాశాఖవారి నెం. 243 నోటిఫికేషనులోని ప్రభుత్వసహాయమునకు చెందిన 2 వ చాప్టరులోని 7 వ నిబంధనయందు ఈక్రిందివిషయము 3 వ ఉపనిబంధనగా చేర్చుకొనబడినది.

పైన ఉదహరించబడిన 1 వ ఉపనిబంధనక్రింద నూతనముగా ప్రారంభింపబడిన పాఠశాలలకు, ప్రతిసంవత్సరముపై తరగతులను తెరుచుచు అభివృద్ధిచెందుచున్న పాఠశాలలకు, ప్రభుత్వపుగ్రాంటు మంజూరుచేయబడును.

— కె. యమ్. ఉన్నిథాన్.
ప్రభుత్వకార్యదర్శి

3. మద్రాసు-ఫోర్టుసెంటుజార్జి గెజెట్ ప్రకటన: 1 ఏప్రిల్ 1953

మద్రాసు విద్యానిబంధనలకు చెందిన 138 వ నిబంధనలోని 3 వ సబ్ పేరాకు బదులు ఈక్రిందిది పొందుపఱచబడవలెను.

(జి. ఓ. నెం. 576, విద్యాశాఖ, 20 మార్చి 1953)

"సెకండరీగ్రేడు లేక సీనియర్ బేసిక్ ట్రయిండు టీచర్సు సర్టిఫికెట్టు, మరియు ఎలిమెంటరీ గ్రేడు లేక జూనియర్ బేసిక్ ట్రయిండు టీచర్సు సర్టిఫికెట్టులను పొందగోరు అభ్యర్థులు శిక్షణాజాడు ట్రయినింగు స్కూళ్ళలో నిర్ణీతమైన శిక్షణమునైనను పొందవలెను. లేదా సెకండరీగ్రేడు, సీనియర్ బేసిక్ డిపార్టుమెంటువారు లేక ఎలిమెంటరీగ్రేడు, జూనియర్ బేసిక్ డిపార్టుమెంటువారు నిర్ణయించిన కోర్సును పూర్తిచేసి యుండవలెను. 1940-41 వ సంవత్సరములోగాని, ఆటుతరువాతగాని, శిక్షణ పూర్తి చేసుకొన్న ఎలిమెంటరీగ్రేడు ఉపాధ్యాయులు 1940-41 లో గాని, లేక అంతకు పూర్వముగాని, శిక్షణ పూర్తిచేసుకొని, ఆగ్రేడుకు చెందిన ట్రయిండు టీచర్సు సర్టిఫికెట్టు పరీక్షకు ప్యాసయిన పిదప అయిదు సంవత్సరముల సర్వీసును పూర్తిచేసిన హయ్యరు ఎలిమెంటరీగ్రేడు ఉపాధ్యాయులు- జూనియర్ బేసిక్ గ్రేడు ఉపాధ్యాయులు-మరియు సైదాపేట టీచర్సు కాలేజివారి మాన్యుయల్ ట్రయినింగు సర్టిఫికెట్టును పొంది, తదుపరి అయిదుసంవత్సరముల సర్వీసును పూర్తిచేసిన మాన్యుయల్ ట్రయినింగు ఇన్‌స్ట్రక్టర్లును ఈ క్రింద పేర్కొన్న సందర్భములలో మాత్రము మరల ట్రయినింగు పొందనవసరము లేకయే సెకండరీగ్రేడు లేదా సీనియర్ బేసిక్‌గ్రేడు టి. యస్. యల్. సి. పరీక్షకు కూర్చొనుటకు అర్హులగుదురు.

(i) పైన పేర్కొన్నట్టి ఉపాధ్యాయులు యూనివర్సిటీవారి మెట్రిక్యులేషన్ పరీక్షప్యాసై ఉండవలెను. లేదా తదితర విధములుగా యూనివర్సిటీకోర్సులు చదువుటకు అర్హులుగా నుండవలెను. లేదా యీరాష్ట్రమునకు చెందిన S. S. L. C. సర్టిఫికెట్టుకు సరిసమానమైన దిగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ వారిచే అంగీకరించబడిన యితర సర్టిఫికెట్టును కలిగి యుండవలెను. లేదా

(ii) వివిధ ప్రణాళికలకు చెందిన S. S. L. C. పబ్లిక్ పరీక్షలోగాని, మెట్రిక్యులేషన్ పరీక్షలో గాని, యీ క్రింది విధముగా నూటికి మార్కులు వచ్చియుండవలెను.

	వ భాష 1	వ భాష 2	వ భాష 3	ఎలిమెంటరీ లేక జనరల్ సైన్సు 4	సోషల్ స్టడీసు 5	చరిత్ర-భూగోళము 6	ఆప్షనల్ సబ్జక్టులు 7	స్పెషల్ సబ్జక్టులు 8
మెట్రిక్ (ఆంధ్ర)	35	30	30	మిగిలిన రెండు యితర సబ్జక్టులలోను 25% చొప్పున				
మెట్రిక్ (మద్రాసు)	35	30	30	25		25		
S.S.L.C. పరీక్ష } 1929 పూర్వము	35	30	30				ఒక్కొక్క దానిలో 25 చొప్పున	
డిటో } 1929 స్కీము	35	30	25	25		25	20	
డిటో } 8 అర్గనైజుడు స్కీము	35	30	30	25	25			ఒక్కొక్క దానిలో 30 చొప్పున

షరా:-(8 అర్గనైజుడు స్కీము) పైని పేర్కొన్న సబ్జక్టులలో 3, 4, 5 సబ్జక్టులలో ఏ ఒక్కదానికిగాని, కొన్నింటికిగాని అనుమతి (Exemption) తీసుకొన్న విద్యార్థులకు మాత్రమే స్పెషల్ సబ్జక్టులు చూడ బడును. అట్లే పైన పేర్కొన్న సబ్జక్టులలో మొదటి అయిదు సబ్జక్టులకు హాజరైన విద్యార్థులకు స్పెషల్ సబ్జక్టులు చూడబడవు.

—కె. యమ్. ఉన్నిఖాన్.

ప్రభుత్వకార్యదర్శి.

4. మద్రాసు ఫోర్టుసెంటుజార్జి గెజెట్ ప్రకటన: 13 మే 1953

(జి. ఓ: నెం. 1032 ఎడ్యుకేషన్, 5 మే 1953)

మద్రాసు విద్యానిబంధనలలోని 87 (a) నియమమునందలి రెండవ వాక్యమునందు "ఇంగ్లీషు ఐచ్ఛిక విషయముగా (Optional subject) కల్గి" అను మాటలకును- "నాల్గవఫారమునందు ప్రవేశించుటకు అర్హులైయుందురు." అను మాటలకును మధ్య యీ క్రిందివిషయమును చేర్చుకొనవలెను.

"లేక సీనియర్ బేసిక్ పాఠశాలలయందలి బేసిక్ స్కూలు లీవింగు సర్టిఫికేట్ పరీక్షను ఇంగ్లీషు ఐచ్ఛిక విషయముగా కలిగియుండి ఉత్తీర్ణులై 8 వ తరగతి నుండి పై తరగతికి ప్రమోషను చేయబడుటకు విద్యార్థి యోగ్యతను దెల్పునటువంటి బేసిక్‌స్కూలు లీవింగు సర్టిఫికెట్టును ఒక సీనియర్ బేసిక్‌స్కూలు ప్రధానోపాధ్యాయునిచే పొందినవారు."

—కె. యమ్. ఉన్నిథాన్,
ప్రభుత్వ కార్యదర్శి.

5. మద్రాసు - ఫోర్టుసెంటు జార్జిగెజెట్ ప్రకటన : 20 మే 1953

ప్రాథమిక పాఠశాలల శిక్షణను - ప్రభుత్వసహాయములకు చెందిన నిబంధనలకు సవరణలు.

(జి. ఓ. నెం. 1099, ఎడ్యుకేషన్, 12 మే 1953)

1939 ఆగష్టు 29 వ తేదీ ఫోర్టుసెంటు జార్జిగెజెట్ పార్టు 1 - బి లోని 556-58 పుటలయందు ప్రకటించబడిన మద్రాసు విద్యాశాఖవారి 1939 ఆగష్టు 21 వ తేదీ నెం. 243 నోటిఫికేషనులోని ప్రాథమిక పాఠశాలల శిక్షణను, ప్రభుత్వ సహాయముల మంజూరునకు చెందిన నియమములకు సవరణ-

సవరణలు

1 వ చాప్టరు - శిక్షణనుకు నియమములు

(1) ఒకటవ నియమములోని మొదటి వాక్యమునందలి "ప్రాథమిక పాఠశాలలు అను మాటలకు తరువాత ఈ క్రిందిమాటలను చేర్చుకోవలెను.

"బేసిక్ పాఠశాలలు మరియు బేసిక్‌పాఠశాలలతో కలిసియుండు ప్రీబేసిక్ విభాగములు"

(2) రెండవవాక్యమునందు "నూతన పాఠశాలలు" అను మాటలకు మధ్య "ప్రాథమిక" అను మాట చేర్చుకొనబడవలెను.

(3) శిక్షణను, ప్రభుత్వసహాయములకు చెందిన నిబంధనలలోని 10 వ నియమమునందు ప్రస్తుతము ఆరంభమునందున్న వాక్యమునకు ఈ క్రింది దానిని చేర్చుకొనవలెను.

"బేసిక్ పాఠశాలలకు అనుబంధముగా నున్న ప్రీబేసిక్ విభాగములు (సెక్షనులు) మరియు"

2 వ చాప్టరు

(4) 6 వ నియమములోని సబ్‌క్లాజు (a) (iv) లోని "అయిదు సంవత్సరముల వయస్సు" అను మాటలకు తరువాత ఈ క్రింది దానిని చేర్చవలెను.

"2½ సంవత్సరములు, 5 సంవత్సరముల మధ్యవయస్సుగలిగి బేసిక్ పాఠశాలలకు అనుబంధముగా నుండు ప్రీబేసిక్ సెక్షనులలో చేర్చబడగల్గిన బాలురుతప్ప"

(5) "ప్రాథమిక పాఠశాలల శిక్షణను - ప్రభుత్వసహాయముల మంజూరునకు నిబంధనలు" అను శీర్షికను దిగువన అనకొనియుండు నియమముల ఆరంభమునందు ఈ క్రింది కమినికను చేర్చుకొనవలెను.

గమనిక :- ఈనియమములు వివరములయందలి తగిన మార్పులతో బేసిక్ పాఠశాలల కును, వాని కనుబంధించి యుండు ప్రీబేసిక్ సెక్షనులకును. అనువర్తించును. ప్రీబేసిక్ సెక్షనులకు సంబంధించిన ఇన్ఫర్మేషను అవసరమైనస్థలములలో అపెండెక్సులలో నిర్ణయించబడిన ఫారములలో ఇవ్వబడును. బేసిక్ పాఠశాలలయందలి "గ్రేడ్" అను శబ్దము ప్రాథమిక పాఠశాలలలోని తరగతులకు చెందును.

—ఏ. గోవిందమీనన్,
ప్రభుత్వసహాయకార్యదర్శి.



మాసఫలములు 1953 ఆగష్టు 15-సెప్టెంబరు 14 వరకూ

మేషరాశివారికి : అగష్టు 23 లోపల బంధుసమాగమము, ప్రయాణములకు, క్రయవిక్రయములకు అనుకూలము. ధనలాభము. ఉద్యోగవ్యాపారానుకూలము. 26 లోపల ఆరోగ్యభంగము. ధనవ్యయము కార్యవిఘ్నములు 27 నుండి సెప్టెంబరు 3 లోపల మధ్యమము. అగష్టు 14 వరకు కార్యజయము నూతనయత్నములు, కట్టడములు. మార్పులు, మున్నగువాటికి అనుకూలము,

వృషభము : 28 లోపల ఆర్థికపరిస్థితులు బాగావుండును. దరిమిలా మార్పులతోకూడి యుండును ఆరోగ్యము వృద్ధియగును. సెప్టెంబరు 5లోపల ప్రయాణములు, వ్యయమెక్కువ. అనంతరము వ్యవహార కార్యజయము. ధనలాభము. సెప్టెంబరు 6, 7, తేదీలలో కట్టడములువగైరాలు. క్రయవిక్రయములు మున్నగువాటికి అనుకూలము. 11, 15 తేదీలలో వ్రాతకోతలు అనుకూలము.

మిథునము : 22 ఆగష్టువరకు ధనలాభము. దరిమిలా ఇంకను వృద్ధియగును. కాని కొన్ని చిక్కులను, కలహములను, ఎదుర్కొనవలసివచ్చును. 27 కంట్రాక్టులు వగైరాలు అనుకూలము. సెప్టెంబరు 5-? తేదీలలో పెండింగువ్యవహారములు, లోగడ కానిపనులు పూర్తియగును.. కార్యజయముగల్గును. ఆర్థిక వ్యాపారములు బాగుండును. కాని కళత్ర ఆరోగ్యము చెడును.

కటకము : 26 వరకు కార్యములందు తొందరకూడదు. పనులు నిదానముగ చేయవలెను. సెప్టెంబరు 5 నుండి వ్యాపారము వృద్ధిచెందును. ధనలాభముకల్గును. ఉద్యోగవ్యాపారములునిలకడగయుండును. సెప్టెంబరు నెలలో స్థిరమార్పులు. భూవ్యవహారములు మున్నగువాటికి అనుకూలము. ఉద్యోగము లోను, వ్యవహారములోను, 5 వ తేదీలాభదాయకము,

సింహము : 23 లోపల మిత్రులవల్లలాభము. 27 లోపల అనవసరవ్యయము. మనసు చికాకుగ నుండును. సెప్టెంబరు 5నుండి వ్యయము తగ్గును. ధనలాభము హెచ్చును. ప్రయాణములుచేయుదురు. ఉద్యోగములో అభివృద్ధి, ఇంజనీరింగు మొ॥వాట్లలో స్థిరమార్పులలో కార్యానుకూలము. అధికారప్రాపకము కొన్నిలాభయత్నములకు విఘ్నములువచ్చును. అయినను మిత్రుమీదలాభము.

కన్య : సెప్టెంబరు 5 లోపల మీచిక్కులన్నియు తొలగి ఉద్యోగవ్యాపారములు అనుకూలించును. ధనలాభము కల్గును. శుభలాభములు మెండు. దూరప్రయాణములు చేయుదురు. విద్యాకళాభివృద్ధియగును.

సెప్టెంబరు 2 వ వారంలో విషయములు స్తంభించును. మొత్తముమీద యీనెలమీకు సర్వకార్య జయమును సూచించును.

తుల : శత్రుజయము, దావాలలోవిజయము, ఉద్యోగవ్యాపారములలో అభివృద్ధి, నూతనవస్త్రక్రయము, పలురకములగు ధనలాభము. మున్నగువిషయములు యీనెల అంతయు ఎక్కువ సంతోషలాభదాయకమైయుండును. కాని మార్గములోకొన్ని కష్టములు ఆరంభించును. వానిని మీరుధైర్యముగ నెదుర్కొనగలరు. అధికారగౌరవములుపొందు.

వృశ్చికము : 23 లోపల కళత్రఆరోగ్యము సరిగనుండదు. ధనవ్యయమెక్కువ. తర్వాత పరిస్థితులు మారిదినదినాభివృద్ధిగాంతురు. చిక్కులు మబ్బువిడినట్లువిడి క్రమేపి ధనలాభముకల్గును. ఉద్యోగ వ్యాపారములు సామాన్యముగనడచును. యత్నములన్నియు ఆగష్టు 27 దరిమిలా చేయవలయును. గతమాసములలోవలె నిరుత్సాహముండదు.

ధనుస్సు : ఆగష్టు 20 లోపల గవర్నమెంటులో అనుకూలము. లోగడ చిక్కులు తొలగుటకు వీలైన దినములు. 23 లోపల వ్యవహారాది కార్యములలో అపజయము, కార్యవిఘ్నములు. సెప్టెంబరు 5 లోపల ఆరోగ్యభంగము, బంధువర్గాదులలో చిక్కులు, వ్యాపారనష్టము, దరిమిలా కార్యములు క్రమేపి అనుకూలముపొందును, మంచి ఆలోచనలతో వ్యాపారములను వృద్ధిచేయుదురు.

మకరము : బుద్ధి వికాసముతో 23 వరకు వ్యవహరింతురు. కాని తర్వాత దైవానుకూలముకల్గి వ్యాపారాభివృద్ధి గాంతురు. సెప్టెంబరు 3 లోపల ధనలాభము దరిమిలా కొన్నిచిక్కులు. ఆస్తినష్టము కల్గును. తొందరపాటు చెందక వ్యాపారము నిలకడతో చేయవలెను. స్థిరమైన మార్పులు 6, 7, 8 తేదీలలో చేయుదురు, విజృంభణ కూడదు.

కుంభము : 23 లోపల ధనలాభము. దరిమిలా ఆరోగ్యము చెడును. అనవసరమైన వ్యయము, విరోధములు ఆగష్టు నెలాఖరువరకు బాధించును. తర్వాత సెప్టెంబరునెలలో చిక్కులు తొలగును. వ్యాపారాది కార్యములు మధ్యమస్థాయిలో నడచును. నూతన వ్యాపారము, గృహనిర్మాణము మున్నగునవి తలపెట్టవచ్చును.

మీనము : ఆగష్టు నెలాఖరులోపల ప్రయాణములు, బంధుదర్శనము. సెప్టెంబరు నెలలో కార్యజయము, ధనలాభము, వ్యవహారజయము 5, 9 లోపల నూతనకృషి లాభము. కాని ముందుముందు ఆరోగ్యముచెడు సూచనలున్నవి. ఆహారాది నియమములనుకల్గి తరుచు ప్రయాణములు చేయక జాగ్రత్తతో మెలగుట మంచిది.

ష రా :— వివరములు కోరువారు ఒక రూపాయి మనియార్డరు చేయవలెను.

1953-7-26 4-3 P. M. చంద్రగ్రహణ ఫలములు.

ఈ గ్రహణము అగ్నిరాశిలో పడుటవల్లను లగ్నాధిపతి షష్ఠస్థితిలోనుండుటవల్లను దేశములో క్షామముఅగ్నిభయము, చోరభీతి, రోగభయము మొ॥ కష్టఫలముతెక్కువగును. జనులు రోగపీడితులై చాలవరకు మరల ఆరోగ్యమునొందుదురు. యుద్ధమువలనగాని, ఇతరరూపములద్వారాగాని నావికసైనికశాఖలో వ్యయమెక్కువగును. రాజకీయవర్గములో మృతిసంభవించును. శాసనసభ్యులలో మార్పులుగల్గును. రాజ్యాంగపరిపాలన ప్రజలమెప్పును పొందజాలక అశాంతిగనడచును. విదేశాంగవిషయములలో క్లిష్టస్థితులేర్పడును. అష్టమమందు ర, కు, బు, కే లు చేరుటవల్ల పెక్కుప్రమాదములవల్ల మరణభయము జాస్తియగును, అనేక కష్టములువచ్చును. కోశాగారములో పరిస్థితులు తారుమారగుచుండును. ఈబీభత్సస్థితులు 8 మా 18 ది వరకునుండును. అనంతరము శాంతిఏర్పడగలదు.

లక్కావఝ్ఝుల సర్వయ్య,
జ్యోతిష్కులు,
అగ్రహారము, ఏలూరు.

ANDHRA RASTRA PRARAMBHA VIDYA
Regd. M.N. 3766 Vol. 42. - Nos. 4, 5

Edited by Sri M. Venkata Ratnam Garu, B. A., & Printed and Published by Sri E. Venkaiah Garu at his Pattabhirama Press, Eluru.